Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 196 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 13 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## భారత్‌లో ఇంధన కొరత లేదు.. లోక్‌సభలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్



**న్యూఢిల్లీ:** ఇండియాలో ఇంధన కొరత లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన సరఫరాలో ఎలాంటి కొరత లేదని చెప్పారు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజలు ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ లభ్యతపై ఆందోళన నెలకొనడంతో కేంద్ర మంత్రి లోక్‌సభలో మాట్లాడారు. 'ఆధునిక ఇంధన చరిత్రలో ప్రపంచం ఇలాంటి క్లిష్ట సమయాన్ని మునుపెన్నడూ ఎదుర్కోలేదు. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం సురక్షితమైన సరఫరాలను సమకూర్చుకుంది. హార్మూజ్ సంక్షోభంతో భారత్‌కు సంబంధం లేదు. హార్మూజ్ జలసంధి భారత్‌కు తెరిచారు. ప్రధానమంత్రి చర్చలతో పరిస్థితులు సర్దుకుంటున్నాయి' అని హర్దీప్ సింగ్ తెలిపారు. ఎలాంటి సంక్షోభం తలెత్తినా ఎదుర్కొనేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందని చెప్పారు.

**ఎల్ఎన్‌జీ కార్గోలు ప్రతిరోజూ వస్తున్నాయి**

డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి వివరించారు. సిలిండర్ల సరఫరాలో ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. సిలిండర్ బుకింగ్‌కు నగరాల్లో 25 రోజుల వ్యవధి, గ్రామాల్లో 45 రోజుల వ్యవధి అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎల్ఎన్‌జీ కార్గోలు దాదాపు ప్రతిరోజూ ప్రత్యామ్నాయ సరఫరా రూట్లలో ఇండియాకు వస్తున్నాయని తెలిపారు. ఒకవేళ ఘర్షణలు సుదీర్ఘకాలం కొనసాగినప్పటికీ తగినంత గ్యాస్ ఉత్పత్తి, సరఫరా ఏర్పాట్లు చేయగలిగే స్థితిలో ఇండియా ఉందని అన్నారు. గృహాలు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు.

**ఎల్పీజీ ఉత్పత్తి 28 శాతం పెరిగింది**

రిఫైనరీలకు తగిన ఆదేశాలు ఇవ్వడం ద్వారా గత ఐదు రోజులుగా 28 శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెరిగినట్టు హర్దీప్ సింగ్ పురి తెలిపారు. లక్షలాది భారతీయ కుటుంబాల వంటిళ్లలో ఎలాంటి కొరత లేకుండా చూసేందుకు మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, డొమిస్టిక్ సప్లయ్‌కు పూర్తి భరోసా ఉందని చెప్పారు.

## సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా పనిచేయాలి.. కలెక్టర్లకు సీఎం సూచనలు




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో జరిగింది. ఈ కాన్ఫరెన్సులో సూపర్ సిక్స్, సంక్షేమ పథకాల అమలుపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్ధిదారులకు ప్రజాప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాలను పారదర్శకతతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల గురించి పేదలకు తెలియజేసేలా లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే...పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. పథకాల గురించి లబ్ధిదారులకు తెలియాలి.. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ధి కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ధి కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లాంటివి లబ్ధిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్ధిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్స్‌మెంట్ చేశామని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

**అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తాం..**

అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నా మని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహి స్తామని తెలిపారు. ప్రతి ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి..**

సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్‌జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## గుడ్ న్యూస్.. ఏపీకి మరో పరిశ్రమ.. శంకుస్థాపన చేసిన లోకేశ్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ వల్ల స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ పరిశ్రమకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరం ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఒక వైపు రక్షణ శాఖకు సంబంధించినవి తయారు చేస్తూ.. మరో వైపు మత్స్యకారులకు ఈ సంస్థ సహకారం అందిస్తుందని చెప్పారు. స్వల్ప ఖర్చుతో కూడిన శ్రమతో అధిక ఆదాయం పొందేలా ఈ పరిశ్రమ పని చేస్తుందన్నారు. మత్స్యకారులు చాలా క్రమశిక్షణతో ఉంటారని వివరించారు. గతంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలో ఈ గ్రామ ప్రజలు రహదారులను అలంకరించి స్వాగతం పలికారని.. ఇది తన జీవితంలో మరిచిపోలేనని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో



డబుల్ ఇంజన్ సర్కారు ఉందన్నారు. నమో.. అంటే నారా చంద్రబాబు, మోదీ అని అభివర్ణించారు. చంద్రబాబు విజనరీ.. హైదరాబాద్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని వివరించారు. అందుకే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని చెప్పారు. ఇదే సమావేశంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచంలోనే అద్భుతమైన పరిశ్రమ నెల్లూరు జిల్లాకు రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కంపెనీ ఎండీ నికుంజ్ తదితరులు పాల్గొన్నారు.

## విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**అమరావతి, (రాజధాని వార్తలు):** విఐటీ – ఏపి విశ్వవిద్యాలయంలో గురువారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంజు శర్మ (మాజీ డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో, జెమినస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క శాస్త్రీయ సలహాదారు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవుళ్లు సంచరిస్తారనే సామెత గుర్తు చేశారు. సామాజిక మరియు ఆర్థిక రంగాలలో మహిళా సాధికారికత గురించి వివరించారు. గౌరవ అతిధులు డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి (వైస్-ఛాన్సలర్, ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్) మరియు నిఖిత చద్దే (సహ వ్యవస్థాపరాలు & సిఈఓ, జెనెక్స్ స్పేస్) మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క చరిత్రను, ప్రాముఖ్యతను తెలియచేసారు. ప్రత్యేక అతిధులుగా డాక్టర్ కన్మణి తివ్య జాస్ (మనస్తత్వవేత్త, ప్రేరణాత్మక వక్త, యెన్ఎల్పి మాస్టర్), ఎన్.ముతమిళ్ సెల్వి (తమిళనాడులో తొలి మహిళా ఎవరెస్టు అధిరోహకురాలు, ప్రేరణాత్మక వక్త, రచయిత్రి, తమిళ సాహస ట్రెక్కింగ్ క్లబ్ వ్యవస్థాపకురాలు) మరియు అన్షికా సింగ్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బ్లాక్‌రాక్) హాజరయ్యారు.

ఈ సందర్భంగా విట్-ఏపీ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. పి. ఆరుల్మొళివర్మన్ మాట్లాడుతూ మహిళలకు విఐటీ - ఏపి విశ్వవిద్యాలయ అడ్మిషన్లలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. 2017 సంవత్సరంలో విఐటీ - ఏపి విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో కేవలం 8 శాతం మహిళా విద్యార్థులతో ప్రారంభమైందని, ఇది ఇప్పుడు 33 శాతంకి పెరిగిందని, త్వరలోనే ఇది 50 శాతానికి చేరుతుందని మేమ ఆశిస్తున్నామని అన్నారు. అనంతరం విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి నిర్వహించిన అనేక క్రీడాపోటీలలో విజేతలుగా నిలిచినా మహిళలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత నౌకల భద్రతపై ఇరాన్‌తో చర్చలు జరిపిన జైశంకర్.. ఎంఈఏ ప్రకటన

**న్యూఢిల్లీ:** మధ్యప్రాచ్యంలో తలెత్తిన ఉద్రిక్తతలు, భారత నౌకల భద్రతకు సంబంధించి ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రితో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ మూడు రౌండ్లు చర్చలు జరిపినట్టు కేంద్ర విదేశాంగ శాఖ గురువారంనాడు తెలిపింది. దీనిపై ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హోర్ముజ్ జలసంధి గుండా భారత నౌకలు వెళ్లేందుకు ఇరాన్ అనుమతించిందా అనే ప్రశ్నకు, ప్రస్తుతానికి ఇంతవరకే తాను చెప్పగలనని సమాధానమిచ్చారు. 'డాక్టర్ జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి ఇటీవల మూడుసార్లు సంభాషణలు జరిపారు. చివరిసారిగా భారత నౌకల భద్రత, దేశ ఇంధన భద్రతపై ఉభయులూ చర్చించారు. ఇప్పటికి ఇంతవరకే చెప్పగలను' అని జైశ్వాల్ అన్నారు. ఇరాన్ నుంచి భారతీయుల తరలింపుపై మాట్లాడుతూ, స్వదేశానికి రావాలని కోరుకునే వారికి విదేశాంగ శాఖ హెల్ప్ చేస్తోందన్నారు. స్టూడెంట్లు, నావికులు, వ్యాపారులు, ప్రొఫెషనల్స్, యాత్రికులతో కలిపి సుమారు 9,000 మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నారని, టెహ్రాన్‌లో ఉంటున్న విద్యార్థులు, యాత్రికులతో సహా పలువురిని అక్కడి సురక్షిత ప్రాంతాలు, నగరాలకు తరలించామని చెప్పారు. అజర్ బైజన్, అర్మేనియా వెళ్లాలనుకుంటున్న భారతీయులను అక్కడకు చేర్చి, అక్కడి నుంచి స్వదేశానికి కమర్షియల్ విమానాల్లో తీసుకు వస్తున్నామని తెలిపారు. ల్యాండ్ బోర్డర్ క్రాసింగ్‌కు కూడా సహకరిస్తున్నామని చెప్పారు. ఇరాన్ వీడాలని అనుకునేవారు అక్కడి కాన్సులేట్ జారీ చేసిన అడ్వయిజరీలను పాటించాలని జైశ్వాల్ సూచించారు.



# రాజధాని అమరావతిలో పలు నిర్మాణ పనులను పర్యవేక్షించి సమీక్ష నిర్వహించిన ఏజిఐసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వి.ఆర్. శ్రీనివాస్






**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతిలో జరుగుతున్న అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ ఇన్‌ఫ్రా, హైకోర్టు సైట్‌లలో నిర్మాణ పనులను అమరావతి గ్రోత్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వి.ఆర్.శ్రీనివాస్ గురువారం పర్యవేక్షించారు. ఆయా సైట్‌లలో నిర్మాణ పనులు పరిశీలించిన ఎస్.వి.ఆర్.శ్రీనివాస్, ఆయా ప్రాజెక్టు పనులను నిర్వహిస్తున్న గుత్తేదారులు, ఇంజినీరింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయా సైట్‌ల వద్ద పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులు ఎండీకి వివరించారు.
అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో ఐకానిక్ తరహాలో బి+జి+7 ఫ్లోర్స్‌లో నిర్మిస్తున్న హైకోర్టు భవన సముదాయాన్ని నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఎస్.వి.ఆర్. సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బందికి సమీక్షలో ఆదేశాలిచ్చారు.

# కూటమిపై బురద జల్లడం మానుకో

**- జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక - మోసాలకు, అబద్ధాలకు మారుపేరు నువ్వు - నీకు విజన్ లేదు.. రాష్ట్రం గురించి ఆలోచన లేదు..- ఉనికి కోసం వారాంతపు రాజకీయాలు - నువ్వు విద్యుత్ ఛార్జీలు పెంచితే..- ట్రూడౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలు తగ్గించాం - ఉద్యోగులను మోసగించావ్... కేసులతో వేధించావ్ - ఆస్తుల కోసం చెల్లిని, తల్లిని గెంటేసిన చరిత్ర నీది - నీ అసమర్థ పాలనతో వ్యవస్థలన్నీ ధ్వంసం - జగన్‌పై మంత్రి సవిత విసుర్లు**



**అమరావతి, (రాజధాని వార్తలు):** మోసాలకు, అబద్ధాలకు మారుపేరు జగన్ అని, ఆయనకు విజన్ లేదు...రాష్ట్రం గురించి ఆలోచన లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చిద్దామని సవాల్ చేసి పిలిచినా, జగన్ పారిపోయాడని, నాలుగు గోడల మధ్య కూర్చొని చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా బురద జల్లడం మానుకోవాలని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తన రాజకీయ ఉనికి కోసం, జగన్ వీకెండ్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. వారాంతపు రాజకీయాలు చేస్తూ, కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో ఉద్యోగులపై అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. ఆయన అసమర్థ పాలనతో వ్యవస్థలన్నీ ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన ప్రబుద్ధుడని మండిపడ్డారు. జగన్ హయాంలో మహిళలకు రక్షణ కరవైందన్నారు. హామీలిచ్చి మడమ తిప్పేసిన చరిత్ర ఆయనదన్నారు. మెగా డీఎస్సీ, సీపీఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం ఇలా ఎన్నో హామీలిచ్చి ముఖం తిప్పేశారన్నారు. ఇంట్లో ఎందరు బిడ్డలు ఉంటే అందరికీ అమ్మఒడి పథకం ఇస్తామని చెప్పి జగన్ దంపతులు మోసం చేశారన్నారు. బీసీ బిడ్డలకు రూ.110 కోట్ల డైట్ బిల్లులు, కాస్మెటిక్ ఛార్జీలు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం బకాయిలు పెడితే, కూటమి ప్రభుత్వం రాగానే ఆ బకాయిలన్నింటినీ చెల్లించిందని గుర్తుచేశారు. కరెంట్ ఛార్జీలు, బస్సు ఛార్జీలను జగన్ పెంచితే, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ, ట్రూడౌన్ పేరుతో ఛార్జీలు తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. జగన్ తండ్రి కంప్యూటర్లు కూడు పెడతాయా..? అని ఆనాడు విమర్శిస్తే... ఈనాడు పిల్లలు కనడమెందుకు...? అని ఆయన అంటున్నారన్నారు. చంద్రబాబు విజన్ వల్లే నేడు ఐటీలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయన్నారు. జనాభా భారం కాదు...భాగ్యం... అని తమ నాయకుడు సీఎం చంద్రబాబు నమ్మిన సిద్ధాంతమన్నారు. జనాభే ఆస్తి అని నిపుణులు సైతం వ్యాఖ్యానిస్తున్నారన్నారు. జగన్ విజన్ లేదు, రాష్ట్రం గురించి ఆలోచనే లేదన్నారు. 5 ఏళ్లలో దోచుకోవడమే పనిగా జగన్ పాలన సాగిందని, ఆనాడు ఆయన చేసిన పాపాలే నేడు శాపాలుగా మారాయని అన్నారు. ఇప్పటికైనా నాలుగు గోడల మధ్య కూర్చొని చంద్రబాబు పైనా, కూటమి ప్రభుత్వంపైనా బురద జల్లడం మానుకోవాలని మంత్రి సవిత హితవు పలికారు.


# కొత్త మైనింగ్ బ్లాకుల వేలం : గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా

**అమరావతి, (రాజధాని వార్తలు):** కలక్టర్ల సమావేశంలో గనుల శాఖ ద్వారా వస్తున్న ఆదాయం, వృద్ధి రేటును ఆశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ... మైనింగ్ సెక్టార్ జీవీఏలో ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 15.74 శాతం వృద్ధి నమోదైందని సంతోషం వ్యక్తం చేశారు.గతేడాది ఇది రూ. 29,344 కోట్లు ఉండగా, ఇప్పుడు రూ. 33,956 కోట్లకు చేరుకుందన్నారు. ఈ ఏడాదికి గనుల శాఖ (మేజర్, మైనర్ మినరల్స్) ద్వారా రూ. 3,320 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఫిబ్రవరి నెలాఖరు నాటికి రూ. 2,654 కోట్లు (92 శాతం) సాధించామని, గతేడాదితో పోలిస్తే ఈ ఆదాయంలో 27 శాతం వృద్ధి సాధించామని తెలిపారు.అలాగే డీఎంఎఫ్, మెరిట్, సెక్యూరిటీ డిపాజిట్ల పద్దులన్నింటినీ కలుపుకుంటే మొత్తం రూ. 4,000 కోట్ల భారీ లక్ష్యానికి గాను ఇప్పటికే రూ. 3,331 కోట్లు (96 శాతం) వసూలు చేశామని వివరించారు. జిల్లాల వారీగా ఆదాయ వృద్ధి, ఎన్‌ఓసీల జారీలో ఉన్న పెండింగ్ ఫైళ్లపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించామన్నారు. 80 శాతానికన్నా తక్కువ ఆదాయం సాధించిన గుంటూరు (61%), వైఎస్సార్ కడప (64%), అన్నమయ్య (69%), చిత్తూరు (69%), నంద్యాల (73%), పల్నాడు (74%) జిల్లాల కలెక్టర్లు మైనింగ్ ఆదాయంపై మరింత ఫోకస్ చేయాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ మినరల్ పాలసీ-2025 కింద భవన నిర్మాణ సామగ్రి, గ్రానైట్ లీజుల కోసం వచ్చిన దరఖాస్తుల్లో ఎన్‌ఓసీల మంజూరు బాగా ఆలస్యం అవుతోందని జాప్యం లేకుండా చూడాలని చెప్పారు. మొత్తం 1,788 దరఖాస్తులు రాగా 1,125 పెండింగ్‌లో ఉన్నాయని, సగటున 180 రోజుల పాటు ఫైళ్లు ఆగిపోతున్నాయని వాస్తవ గణాంకాలను చూపించారు. కలెక్టర్లు ప్రతి 15 రోజులకోసారి సమీక్షించి 21 రోజుల్లోగా ఎన్‌ఓసీలు మంజూరు చేయాలని, కనీసం 50 శాతం దరఖాస్తులు క్లియర్ చేసినా 3



నెలల్లో రూ. 100 కోట్ల ప్రీమియం వస్తుందని ఆయన వివరించారు. నిర్దేశిత గడువులోగా ఇవ్వకపోతే 'డీమ్డ్ ఎన్‌ఓసీ' మంజూరయ్యే విధానాన్ని కూడా తీసుకురాబోతున్నట్లు ఆయన ప్రకటించారు. కొత్త మైనింగ్ బ్లాకుల వేలం, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానంపై స్పష్టంగా వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలోనే 10 మేజర్ మినరల్ బ్లాకులను విజయవంతంగా వేలం వేశామని, ఈ నెలాఖరుకు దీన్ని 20కి చేర్చుతామని చెప్పారు. బ్లాకుల వేలంలో దేశంలోనే ఏపీ టాప్-4 లో ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అయితే వేలానికి ముందు భూముల వర్గీకరణ రిపోర్టులు ఇవ్వడంలో పల్నాడు, కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో జాప్యం జరుగుతోందని, కేవలం రెండు వారాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు పంపాలని కోరారు. ఎక్కడా ఇసుక కొరత రాకుండా చూడాలని, అక్రమ రవాణాను, అధిక ధరలకు అమ్మడాన్ని అరికట్టడానికి సప్లై పాయింట్లు, చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు పెట్టి నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ట్రైలరింగ్, కంప్యూటర్ ట్యాలి, బ్యూటీ పార్లర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ




**గుంటూరు, (రాజధాని వార్తలు):** ట్రైలరింగ్, కంప్యూటర్ ట్యాలి, బ్యూటీ పార్లర్ కోర్స్‌ల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టి.సందీప్ బాబు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రైలరింగ్ కోర్సును ఏప్రిల్ 2వ తేదీన, కంప్యూటర్ ట్యాలి కోర్సును ఏప్రిల్ 6వ తేదీన, బ్యూటీ పార్లర్ కోర్సును ఏప్రిల్ 20వ తేదీన ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని వివరించారు. ఈ శిక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులన్నారు. కంప్యూటర్ ట్యాలీలో కోర్సును పురుషులు కూడా అర్హులేనని చెప్పారు. ఉచిత శిక్షణ కాలంలో ఉచిత భోజన సదుపాయం, ఉచిత హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. 19 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా తమ వివరాలను గుంటూరు కొత్తపేట ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్, డోర్ నెంబరు 14-1-14 చిరునామాలో ఉన్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో నమోదు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు కాపీ, ఆధార్ కార్డు కాపీ, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫోటోలు, 10వ తరగతి సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వివరాలకు 08632336912, 9700687696, 8125397953, 9949930155 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

# విశాఖపట్నంలో రూ.100 కోట్లతో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్ ప్రాజెక్ట్


**- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ముంబయిలో అవగాహన ఒప్పందం**



**ముంబయి/ అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరో కీలక అడుగు వేసింది. విశాఖపట్నంలో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ అభివృద్ధి కోసం మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్‌తో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ముంబయిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పో-2026 వేదికగా పర్యాటక శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా, వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వృద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్క్ మరియు రిసార్ట్ విస్తరించి ఉండేలా ప్రణాళికలు రచించామన్నారు. ఇందులో 100 గదుల సామర్థ్యం కలిగిన విలాసవంతమైన రిసార్ట్ ఉంటుందని, సుమారు 300 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. "మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రధాన కేంద్రంగా 2017లో ప్రారంభమైన మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్, వినోద రంగంలో దాదాపు తొమ్మిదేళ్ల అనుభవం కలిగి ఉంది. మోడర్న్ గ్రూప్ ఆధ్వర్యంలో వీరు 'మస్తీ ల్యాండ్' బ్రాండ్‌తో అమ్యూజ్‌మెంట్ పార్కులు, గేమింగ్ జోన్లు, రెస్టారెంట్లు మరియు రిసార్టులను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ఈ రంగంలో 40 ఏళ్లకు పైగా విశేష అనుభవం ఉందని" మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖపట్నం నగరం గ్లోబల్ కోస్టల్ టూరిజం హబ్‌గా వేగంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. నగరంలో మెగా అమ్యూజ్‌మెంట్ పార్కులను ఏర్పాటు చేసేందుకు పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 'కొత్త ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024-2029' ప్రకారం ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అన్ని అనుమతులను త్వరితగతిన మంజూరు చేయనుందన్నారు. ఈ విధానం కింద 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక టారిఫ్‌ల ప్రకారం విద్యుత్ సరఫరా, 100 శాతం నెట్ ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

# మరువలేని మహా మనిషి కేఎన్ఆర్

**- ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సి.శ్రీనివాస్ బాబా - ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కేఎన్ఆర్ 70వ జయంతోత్సవం**



**విజయవాడ, (రాజధాని వార్తలు):** బీసీ వర్గాలకు మరువలేని మహా మనిషి కృష్ణాజిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దివంగత కుక్కల నాగేశ్వరరావు అని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తిరుపతి తిరుమల దేవస్థాన స్టాండింగ్ కౌన్సిల్ సి శ్రీనివాస్ బాబా పేర్కొన్నారు. కృష్ణాజిల్లా మాజీ చైర్మన్ దివంగత డా.కుక్కల నాగేశ్వరరావు 70 వ జయంతోత్సవ సందర్భంగా హైకోర్టు మాజీ ఏజీపీ డొక్కు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదిగిన కె.ఎన్.ఆర్. ఎంతోమంది యువతి, యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. చిరుద్యోగి గా విశాఖపట్నం వెళ్ళిన ఆయన వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే "ఎస్కే షిప్పింగ్ సంస్థ"ను స్థాపించారన్నారు. తాను ఎదగడమే కాక స్వయంకృషితో ఎదిగే అనేక మందికి ఆర్థిక, అంగ బలం, తోడ్పాటు అందించిన అద్వితీయ వ్యక్తిత్వం కె.ఎన్.ఆర్.దే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి వ్యాపారంలో ఎదిగిన తన కులాన్ని మర్చిపోకుండా బీసీ, యాదవ సంఘ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారని పేర్కొన్నారు. కృష్ణాజిల్లా నుంచి విశాఖకు ఎవరు వెళ్లినా వెంటనే ఆదరించి తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు కేఎన్ఆర్ అని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ కనపరిచే కేఎన్ఆర్ "ఉత్తమ గో సంరక్ష అవార్డు" అందుకున్నారన్నారనీ ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్‌గా అద్వితీయంగా పనిచేసిన కేఎన్ఆర్ దేశంలోనే కృష్ణా జిల్లాలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరిపర్తి సాంబశివ రావు, తేజా రఘునాథ్ బాబు, సాయి రవితేజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 24 ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్లు

## - ఏపీలో 3.29 లక్షల మందికి అప్ స్కిల్లింగ్ - ఏపీలో ఒక సెంటర్ పనిచేస్తోంది - ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మంత్రి సమాధానం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులపై జాతీయ విధానం (NPSP), ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్లు వంటి అంశాలపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పలు ప్రశ్నలు వేశారు. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్, NGIS, SAMRIDH, GENESIS, TIDE 2.0, DigiSAPNE, BHASHINI వంటి కార్యక్రమాల ప్రస్తుత స్థితి వివరాలు కోరారు. గత ఐదేళ్లలో ఆయా కార్యక్రమాల లబ్ధిదారుల సంఖ్య, NPSP అమలు కోసం కేటాయించిన నిధుల వంటి వాటిపై ఆరా తీశారు. NPSP కార్యక్రమాల గురించి అవగాహన ప్రభుత్వం చేపట్టిన ప్రచారాలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. దేశ ఐటీ రంగాన్ని సేవల ఆధారిత పరిశ్రమ నుంచి ఉత్పత్తి ఆధారిత డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో 2019 నాటి సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల జాతీయ విధానం (NPSP) కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశాన్ని సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం, మేధో సంపత్తి (IP) సృష్టిని ప్రోత్సహించడం, దేశీయ డిమాండ్, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల ఎగుమతులను పెంచడం ఈ విధానం లక్ష్యమని చెప్పారు. ఇక కేంద్ర ప్రభుత్వం NPSP లక్ష్యాలను సాధించడానికి పలు కీలక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ - ఏఆర్/వీఆర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), బిగ్ డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI)



మొదలైన సాంకేతిక పరిజ్ఞానాలలో ఐటి నిపుణుల నైపుణ్యాభివృద్ధి చేపడతారన్నారు. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ పోర్టల్ (https://futureskillsprime.in) లో 27.53 లక్షల మందికి పైగా అభ్యర్థులు నమోదు చేసుకోగా వీరిలో 17.2 లక్షలమంది వివిధ కోర్సులలో శిక్షణ పొందారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3.29 లక్షల మంది, నెల్లూరు జిల్లా నుండి 9,000 మందికి పైగా అభ్యర్థులు నమోదు అయ్యారన్నారు. ఈ కార్యక్రమం కోసం రూ. 436.87 కోట్ల బడ్జెట్ కేటాయించారని వివరించారు. GENESIS - దేశంలో 10 వేల మంది యువత ఏర్పాటు చేసే స్టార్టప్‌లను గుర్తించడం, వాటి ఏర్పాటుకు సహకారం అందించడం దీని లక్ష్యం. ఇప్పటివరకు 500 మంది కంటే ఎక్కువ ఎంటర్‌ప్రెన్యూర్-ఇన్-రెసిడెన్స్ (EIR) లబ్ధిదారులు లబ్ధి పొందారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి 29 ఉన్నాయి. ఈ కార్యక్రమం కింద మొత్తం రూ. 54.5 కోట్లు విడుదల చేశారు. BHASHINI - భాషా అవరోధాన్ని అధిగమించడానికి డిజిటల్ యాక్సెస్ కోసం జాతీయ భాషా అనువాదం మిషన్ (NLTM)లో భాగంగా కార్యక్రమం అమలవుతోంది. ఇందుకు రూ.495.51 కోట్లు కేటాయించగా.. ఇప్పటివరకు రూ.464.27 కోట్లు మంజూరు అయ్యాయి. భాషిణి పోర్టర్ (https://bhashini.gov.in)లో ప్రస్తుతం 36 భారతీయ భాషలకు సపోర్ట్ ఇస్తూనే.. 350 AI భాషా నమూనాలు అందిస్తోంది. డిజి-SAPNE - ఈశాన్య రాష్ట్రాల్లోని స్టార్టప్‌లను సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ, పెద్ద వెంచర్‌లలోకి ప్రవేశించడంలో సహాయపడుతుంది. ఈశాన్య రాష్ట్రాల నుంచి 36 స్టార్టప్‌లు ఇందుకు ఎంపికవగా.. ప్రతి బృందంలో 12 స్టార్టప్‌లు ఉన్నాయి. మూడేళ్ల కాలపరిమితితో మద్దతు అందించబడుతుంది. ఈ పథకం కోసం రూ. 5.76 కోట్లు కేటాయించారు. SAMRIDH - స్టార్టప్‌లకు మార్కెట్ యాక్సెస్, పెట్టుబడిదారుల అనుసంధానాన్ని అందిస్తుంది. 373 స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి 16 రాష్ట్రాలలో 43 అగ్రశ్రేణి పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. వీటిలో 241 స్టార్టప్‌లకు నిధులు కూడా అందించారు. ఇంకా, రూ. 99 కోట్ల మొత్తాన్ని విడుదల చేయగా.. ఈ కార్యక్రమం జనవరి 31, 2026తో ముగిసింది. TIDE 2.0 - ఈ కార్యక్రమం కింద 51 ఇంక్యుబేటర్ల ద్వారా 1,800 కంటే ఎక్కువ స్టార్టప్‌లకు సపోర్ట్ ఇవ్వబడింది. ఇందుకు మొత్తం రూ. 224 కోట్లు విడుదలయ్యాయి. ఈ కార్యక్రమం జనవరి 31, 2026న ముగిసింది. NGIS - (నెక్స్ట్ జనరేషన్ ఇంక్యుబేషన్ స్కీమ్) - ఆవిష్కరణలో సమగ్ర వృద్ధిని పెంచడానికి టైర్-II, టైర్-III నగరాల్లో టెక్ స్టార్టప్‌లకు మద్దతు అందించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. దేశవ్యాప్తంగా 686 స్టార్టప్‌లకు మద్దతు ఇస్తుండగా.. వీటిలో 180 సీడ్ ఫండింగ్, 359 స్టైపెండ్ మద్దతు పొందాయి. మొత్తం రూ. 67.84 కోట్లు విడుదల చేయగా.. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 25, 2025న ముగిసింది. ఈ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 133 స్టార్టప్‌లకు మద్దతు దక్కింది. ఇంకా, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (STPI) యొక్క 24 ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్లు (CoE\T) దేశ వ్యాప్తంగా పనిచేస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్నంలోని కల్పతరు ప్రాంతంలో ఒక సెంటర్ పనిచేస్తోందన్నారు. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులపై జాతీయ విధానం-2019 కింద ప్రభుత్వం వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వీటిలో వర్క్‌షాప్‌లు, చర్చలు, వెబినార్లు, ఆవిష్కరణ, హ్యాకథాన్ సవాళ్లు, పరిశ్రమ సంస్థలు, విద్యా సంస్థలతో సహకారం, అధికారిక పోర్టల్‌లు, సోషల్ మీడియా ప్రచారం వంటివి చేపట్టామన్నారు.

# విద్యార్థులకు వాకర్స్‌కు అవగాహన నిర్వహించిన శక్తి టీం పోలీసులు

**తిరుపతి, (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్. మార్గదర్శకత్వంలో బుధవారం శక్తి టీం పోలీసులు తిరుపతి నగరంలోని తాటితొపు, వెంకటపతి నగర్, కపిలేశ్వరస్వామి హై స్కూల్ విద్యార్థులకు, అలాగే వినాయక సాగర్ వద్ద వాకింగ్ చేస్తున్న మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణ, చదువు ప్రాముఖ్యత, మంచి స్నేహాలు ఆరోగ్యం మరియు పోషణ వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. చదువు ద్వారా వ్యక్తి తన జీవిత స్థాయిని ఎలా పెంపొందించుకోవచ్చో వివరించి, మన ప్రవర్తన ఇతరులకు ఆద ర్శంగా ఉండేలా మెలగాలని సూచిం చారు. అలాగే తల్లిదండ్రులను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు చేసుకోకుండా ఉండాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానం గురించి కొన్ని కేస్ స్టడీస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. యువత ఎక్కువగా ఎదుర్కొంటున్న సైబర్ నేరాలు గురించి కూడా వివరించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, జాబ్ సెర్చింగ్ సమయంలో జరిగే మోసాలు, ఏ వన్ టెక్నాలజీ దుర్వినియోగం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరానికి తీసుకునే లోన్ యాప్‌ల వల్ల జరిగే మోసాలు గురించి హెచ్చరించారు. అలాగే చైల్డ్ కిడ్నాప్, డ్రగ్స్ ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు,చైల్డ్ లేబర్,చైల్డ్ పోర్నోగ్రఫీ, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు మరియు పిల్లల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగంపై వివరించి, అత్యవ సర పరిస్థితుల్లో ఉపయోగపడే 1930 (సైబర్ హెల్ప్‌లైన్), 112 (ఎమర్జెన్సీ),1972 (చైల్డ్ హెల్ప్‌లైన్) వంటి టోల్ ఫ్రీ నంబర్ల గురించి కూడా తెలియజేశారు. విద్యార్థులు సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం పోలీసులు మరియు సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గౌరవనీయులు మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ సహకారంతో హెచ్‌పివి టీకా అందించే కార్యక్రమం










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని కోటమిట్ట అర్బన్ హెల్త్ సెంటర్ నందు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణలో భాగంగా 14 సంవత్సరాల వయసున్న బాలికలకు హెచ్‌పివి టీకా అందించే కార్యక్రమాన్ని డిపిహెచ్ఎన్ఓ డాక్టర్ సునీల్, యుపిహెచ్‌సి డాక్టర్ జునైడ్ సిద్ధికి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు డిప్యూటీ మేయర్ ఇంతియాజ్ తాసిన్, 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ హాజరై టీకా పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. గర్భాశయ ముఖ క్యాన్సర్ బారిన పడకుండా భావితరాల ఆడపిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఈ టీకా ఎంతో కీలకమని తెలియజేశారు. బాలికలందరికీ సరైన వయసులో ఈ టీకా వేయించాలని, దీని ఆవశ్యకతపై క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఇలాంటి వైద్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటమిట్ట అర్బన్ హెల్త్ సెంటర్ యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, బిఎల్‌సి పిల్ల ప్రసాద్, జహూర్ అహ్మద్, చంద్ర, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సిఇఓ తిరుపతయ్య, సచివాలయం హెల్త్ సెక్రటరీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి వినూత్న విధానం - "వన్ మంత్, వన్ విలేజ్, ఫోర్ విజిట్స్"

## - కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో నెల్లూరు మోడల్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసలు - కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించిన సీఎం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అమరావతిలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రూపొందించిన ఈ వినూత్న విధానం ద్వారా గ్రామ స్థాయిలోనే భూ వివాదాలను గుర్తించి, దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ విధానంలో భాగంగా ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఒక నెలలో నాలుగు విడతలుగా అధికారులు గ్రామానికి వెళ్లి ప్రజల భూ సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. భూ రికార్డులు, మ్యూటేషన్లు, సాదాబైనామా, డీకేటీ పట్టాలు, హౌస్ సైట్స్ వంటి అంశాలపై వస్తున్న ఫిర్యాదులను సమగ్రంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోంది. ఇప్పటి వరకు భూ సమస్యల పరిష్కారంలో ప్రజలు పలుమార్లు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి రావడం, సమస్యలు కోర్టులకు వెళ్లడం వంటి ఇబ్బందులను ఈ విధానం తగ్గిస్తుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు కార్యాలయాల చుట్టూ



తిరగాల్సిన అవసరం లేకుండా గ్రామస్థాయిలోనే త్వరితగతిన సమస్యలకు పరిష్కారం లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో జిల్లాలో మొత్తం 110 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, అందులో 26 గ్రామాల్లో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయి. మిగిలిన గ్రామాల్లో కూడా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా భూ వివాదాలు తగ్గడంతో పాటు ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించే ఈ విధానం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయదగిన మంచి మోడల్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని సీఎం సూచించారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుదాం

**తిరుపతి, (రాజధాని వార్తలు):** స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని నగరపాలేక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం కచ్చపి ఆడిటోరియంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణ వార్డు కార్యదర్శులు, మెప్మా సభ్యులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది చేసిన తప్పులు పునరావృతం కాకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. చెత్తను వేరు చేయడం, తరలింపు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, పలు ప్రాంతాలను సుందరీకరణ చేయడంలో వెనుకబడ్డామని తెలిపారు. ముఖ్యంగా చెత్త సేకరణకు వెళ్లే వారు ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. పారిశుద్ధ్యం, సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజి శుభ్రం చేయడం వంటివి బాగా చేయాలని అన్నారు. ఈ సంవత్స




రం ఉత్తమ స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శిక్షకులు శ్రీనివాస్, స్వర్ణ వార్డు కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వాకర్స్‌కు అవగాహన నిర్వహించిన శక్తి టీం పోలీసులు

**తిరుపతి, (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్. మార్గదర్శకత్వంలో బుధవారం శక్తి టీం పోలీసులు తిరుపతి నగరంలోని తాటితొపు, వెంకటపతి నగర్, కపిలేశ్వర స్వామి హై స్కూల్ విద్యార్థులకు, అలాగే వినాయక సాగర్ వద్ద వాకింగ్ చేస్తున్న మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణ, చదువు ప్రాముఖ్యత,మంచి స్నేహాలు ఆరోగ్యం మరియు పోషణ వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. చదువు ద్వారా వ్యక్తి తన జీవిత స్థాయిని ఎలా పెంపొందించుకోవచ్చో వివరించి, మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండేలా మెలగాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు చేసుకోకుండా ఉండాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానం గురించి కొన్ని కేస్ స్టడీస్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత ఎక్కువగా ఎదుర్కొంటున్న సైబర్ నేరాలు గురించి కూడా వివరించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, జాబ్ సెర్చింగ్ సమయంలో జరిగే మోసాలు, ఏ వన్ టెక్నాలజీ దుర్వినియోగం వంటి అంశాలపై



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరానికి తీసుకునే లోన్ యాప్‌ల వల్ల జరిగే మోసాలు గురించి హెచ్చరించారు. అలాగే చైల్డ్ కిడ్నాప్, డ్రగ్స్ ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు,చైల్డ్ లేబర్,చైల్డ్ పోర్నోగ్రఫీ, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు మరియు పిల్లల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగంపై వివరించి, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 1930 (సైబర్ హెల్ప్‌లైన్), 112 (ఎమర్జెన్సీ),1972 (చైల్డ్ హెల్ప్‌లైన్) వంటి టోల్ ఫ్రీ నంబర్ల గురించి కూడా తెలియజేశారు. విద్యార్థులు సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం పోలీసులు మరియు సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## విదేశాంగ నీతిలో తప్పటడుగులు

'మేము నిటారుగా నిల్చుంటాం. ఎవరిముందూ తలవంచం. మా మిత్రులందరికీ స్నేహహస్తం అందుబాటులో ఉంటుంది. మా వ్యవహారాల్లో ఎవరి జోక్యాన్ని సహించం'. 1982లో నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్య ఇది. భారత్‌ను అమెరికా శిబిరంలో చేరాలని ప్రెసిడెంట్ రీగన్ చేసిన ప్రతిపాదనకు ఇందిర నిష్కర్షగా చెప్పిన సమాధానం అది. ఆమె ఈ మాటల్ని ఎక్కడో అనలేదు. తన అమెరికా పర్యటనలో, సాక్షాత్తు రోనాల్డ్ రీగన్ సమక్షంలోనే అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో-తాము ఎవరి పక్షమూ వహించబోమని, దౌత్యపరంగా తమది తటస్థ వైఖరి అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు ఇందిర. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకొని, అటల్ బిహారీ వాజపేయి వరకు, మధ్యలో దేశ ప్రధానులుగా కాంగ్రెస్ పార్టీ వారున్నా, కాంగ్రెసేతర పార్టీలకు చెందిన వారెవరున్నా.. భారతదేశ విదేశాంగ విధానం సుదృఢంగా అలీన విధానం (నాన్ అలైన్డ్) గానే కొనసాగింది. నిజానికి ఆనాటి భారత్ నేటి మాదిరిగానే ప్రబల ఆర్థికశక్తిగా లేదు. పేదరికం, అవిద్య, నిరుద్యోగం వంటి ఎన్నో సామాజిక, ఆర్థిక రుగ్మతలతో దేశం సతమతమవుతోంది. అయినప్పటికీ అన్న వస్త్రాల కోసమో, అణ్వాయుధాల కోసమో భారత్ ఎవరిముందూ తలవంచలేదు. దేశాన్ని ఎవరు ఏలుతున్నా.. వారు ఏకపక్షంగా తమకు తోచినట్టుగా నిర్ణయాలు తీసుకోలేదు. సొంత పార్టీ నేతలను, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలను కలుపుకుని అందరి సలహాలు, సూచనల మేరకు విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దారు. ప్రధానంగా దేశ ప్రయోజనాలు, మరీ ముఖ్యంగా ప్రపంచ మానవాళి శాంతి సౌభాగ్యాలకు దోహదం చేసే విదేశాంగ విధానాన్ని అనుసరించారు. కొన్ని సందర్భాలలో విదేశాంగనీతిలో రాజీపడవలసిన అనివార్యత ఏర్పడినా.. దేశ ప్రయోజనాల్ని ఎవరూ ఎన్నడూ పణంగా పెట్టలేదు. ఫలితంగానే నిన్నమొన్నటి వరకూ.. 'భారత' కీర్తి ప్రతిష్ఠల్ని అంతర్జాతీయంగా సమున్నత స్థాయికి తీసుకు వెళ్లగలిగారు. అయితే, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న ఏకపక్ష విదేశాంగ విధానంతో అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ఠ మసకబారింది. దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. భారతదేశం అనుసరించే విదేశాంగ విధానాన్ని ఒకప్పుడు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి (స్ట్రాటజిక్ అటానమీ)గా చెప్పుకొనేవారు. దానివల్లనే దక్షిణాసియా దేశాలకు భారత్ ప్రాంతీయ నాయకత్వం వహించే స్థితికి చేరింది. కానీ, నేడు భారత విదేశాంగ విధానంలో స్పష్టత లోపించింది. ప్రత్యర్థి దేశాలకంటే వెనుకబడిపోయింది. అంతర్జాతీయంగా అనేక అవకాశాలు కోల్పోయింది. చివరకు-నేడు భారత్ ఎవరిపక్షం ఎందుకు వహిస్తున్నదో, దానివల్ల సాధిస్తున్న ప్రయోజనాలేమిటో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. 'ఎలాంటి స్నేహితులు ఉండాలో ఎంచుకొనే అవకాశం మీకు ఉంది. కానీ పొరుగున ఎవరు ఉండాలో నిర్ణయించడం మీ చేతుల్లో ఉండదు' అనేవారు అటల్‌బిహారీ వాజపేయి. ఆ కారణంగానే ఒక్క పాకిస్థాన్ మినహా మిగతా పొరుగు దేశాలతో వాణిజ్య, దౌత్య, సాంస్కృతికపరంగా చక్కటి సంబంధాలు నెలకొల్పడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. భారత్ తనకు మించిన స్థాయిలో నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, మాల్దీవులకు అన్ని రకాలుగా సాయం చేసింది. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌లను దాదాపుగా ఒంటిచేత్తో పునర్నిర్మాణం చేసింది. అఫ్ఘానిస్థాన్ పార్లమెంట్ భవనం నిర్మాణం మొదలుకొని రోడ్లు, బ్రిడ్జిలు, టెలిఫోన్ వ్యవస్థ వరకు అనేక రంగాలలో సాయం చేసింది. 1971-72లో తూర్పు పాకిస్థాన్ విముక్తమై బంగ్లాదేశ్‌గా అవతరించడానికి పాకిస్థాన్‌తో యుద్ధమే చేసిన భారత్.. ఆనాడు బంగ్లాదేశ్ శరణార్థులకు చోటిచ్చింది. వారి ఆకలి దప్పులు తీర్చడానికి దేశ ప్రజలపై అదనపు పన్నులు వేసింది. శ్రీలంకలో వేర్పాటువాదాన్ని అణచడానికి భారత్ తన సైన్యాన్నే (ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్-ఐపీకేఎఫ్) పంపింది. పొరుగు దేశాలైన మయన్మార్, మాల్దీవులకు సైతం సాయపడింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా.. ఇదొక నిరంతర ప్రక్రియలా కొనసాగింది. నేడు 'నైబర్ హుడ్ ఫస్ట్' కాస్తా.. 'నైబర్ హుడ్ ఫర్‌గెట్'గా మారింది. భారత్‌ను ద్వేషించే దేశాలలో పాకిస్థాన్ సరసన బంగ్లాదేశ్ చేరిపోయింది. బంగ్లాదేశ్ పూర్తిగా చైనా చెప్పుచేతల్లోకి వెళ్లిపోయింది. హసీనా ప్రభుత్వ పతనం అనంతరం బంగ్లాదేశ్‌లో చైనా భారీగా పెట్టుబడులు పెట్టింది. మోంగ్లా ఓడరేవును, తీస్థా నదీ ముఖద్వారాన్ని చైనా అభివృద్ధి చేస్తోంది. నేపాల్, శ్రీలంక, మాల్దీవులతో సైతం భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఏదో సామెత చెప్పినట్లు.. సొమ్మూ పోయి, శని పట్టడానికి కారణం-- మన దౌత్యనీతిలో వచ్చిన మార్పే! పొరుగు దేశాలతో పరస్పర సహకారం, గౌరవం ఇచ్చిపుచ్చుకుంటూ స్వప్రయోజనాలను కాపాడుకోవలసిన దౌత్య విధానంలో రాజకీయాలు జొరబడడం వల్ల.. సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ నేత షేక్ హసీనాతో అనుబంధం పెంచుకోవడం వల్ల ఆమెను వ్యతిరేకించే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైనాకు దగ్గరయింది. అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ అధినేత తారిక్ రెహ్మాన్ చైనాకు తమ దేశపు తలుపులు బార్లా తెరిచాడు. అమెరికా విషయంలో కూడా ప్రధాని నరేంద్రమోదీ ఈ విధంగానే వ్యవహరించారు. ట్రంప్‌ను గెలిపించాలని ఆ దేశం వెళ్లి ఇండియన్ డయాస్పోరాకు పిలుపునిచ్చారు. పోనీ ట్రంప్ ఆ మేరకు నరేంద్రమోదీ పట్ల, భారత్ పట్ల కృతజ్ఞత చూపించాడా అంటే అదీ లేదు. భారత్‌పై ఏకపక్షంగా టారిఫ్‌లు భారీగా విధించాడు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై ఆంక్షలు విధించాడు. ఇరాన్ నుంచి కూడా చమురు దిగుమతి చేసుకోరాదని అంతకుముందే హెచ్చరించాడు. పైగా, అమెరికా ఆంక్షలకు తలొగ్గిన ఫలితంగా.. భారత మార్కెట్లను అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ముంచెత్తబోతున్నాయి. దాంతో, భారత రైతాంగం పరిస్థితి ప్రశ్నార్థకం కావడం ఖాయం.

# వైసీపీలో జాలర్లకు గుర్తింపు

**- సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్గా చింతపల్లి లీలా కృష్ణ నియామకం - దక్షిణ వైఎస్ఆర్సిపిలోకి అడ్వకేట్ల చేరిక - వాసుపల్లికి కృతజ్ఞతలు తెలిపిన లీలా కృష్ణ**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** వైయస్ఆర్సీపీలో జారల్లకు సముచిత స్థానం కల్పించేలా కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కి నూతనంగా నియమితులైన సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ చింతపల్లి లీలా కృష్ణ ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆసీలమెట్ట కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లిని కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుపల్లి సమక్షంలో 15 మంది న్యాయవాదులను వైయస్సార్సీపీలో చేరారు. జాలరి కమ్యూనిటీ నుండి రాష్ట్రస్థాయి నుండి నియోజకవర్గం వరకు అనేకమందికి సముచిత స్థానం కల్పించిన వాసుపల్లికి రుణపడి ఉంటామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని వారు తెలిపారు. లీలా కృష్ణ నియమితుల అవ్వడం పట్ల జాలరి కమ్యూనిటీ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన న్యాయవాదులకు అభినందనలు తెలియజేస్తూ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న సేవలు మళ్లీ రాష్ట్రానికి అవసరమన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాలు కుదేలయ్యాయని, ముఖ్యంగా పేదల సంక్షేమ అభివృద్ధి కుంటిపడిందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక, విద్య వైద్యాన్ని గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. మత్స్యకారులు అంటే చంద్రబాబుకు మొదటి నుండి చిన్న చూపేనన్నారు. సముచిత స్థానం కల్పించిన వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతానికి జాలర్లు అంతా ఏకం కావాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన న్యాయవాదులు ఎం అరుణ్ కుమార్, కే. కృష్ణవేణి, ఆర్ చిరంజీవి, ఎస్ మనోహర్, వి జాక్, సత్యనారాయణ, బి శ్రీనివాస్, శ్రీను కాగా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దశమంతుల చిన్ని, వార్డు అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, జిల్లా నాయకులు నీలపు లక్ష్మి, మాదాబత్తుల రమేష్, వేణు, మాడుగుల నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం జర్నలిస్టులకు రంజాన్ తోఫా

**- పండగ కానుకగా 20,000 అందించిన గంట్ల - ప్రత్యేక బహుమతులు పంపిణీ**



**విశాఖ: అక్కయ్యపాలెం, (రాజధాని వార్తలు):** రంజాన్ పర్వదినము సందర్భంగా నగరంలోని ముస్లిం జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యులకు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు రంజాన్ తోఫా అందజేశారు. ఈ మేరకు బుధవారం అక్కయ్యపాలెంలోని తన కార్యాలయంలో జర్నలిస్టులకు రంజాన్ పండుగ కానుకగా 20,000 నగదు అందజేశారు. అలాగే వీరికి ప్రత్యేక బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం జర్నలిస్టులకు గత 15 ఏళ్లుగా తన పరిధి మేరకు తోఫా అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈ ఏడాది ప్రత్యేక బహుమతులు కూడా అందజేశామన్నారు. రంజాన్ పర్వదినం వేళ లోకమంతా సుభిక్షంగా ఉండాలని తాను కోరుకున్నట్లు చెప్పారు. జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉంటానని తన పరిధి మేరకు వారికి ఎప్పటికప్పుడు సహాయం అందిస్తూనే ఉంటానన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రతి ఏటా విద్యా ప్రోత్సాహకాలు అలాగే వైద్యానికి సంబంధించి ఎంతో కొంత ఆర్థిక సహాయం తాను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు మౌలానా, గయాజ్, ఇస్మాయిల్, సాదిక్, అహ్మద్ తదితరులంతా పాల్గొన్నారు.

# 96వ వార్డులో సుమారు రూ. 6.45 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నగర మేయర్ శ్రీకారం





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నగర అభివృద్ధి ప్రాధాన్యతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పెందుర్తి జోన్ 96 వ వార్డు పరిధిలోని సుమారు రూ.491.27 లక్షలతో పబ్లిక్ వర్క్స్, సుమారు రూ.153.37 లక్షలతో తాగునీటి పైప్లైన్లు మార్పు పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పెందుర్తి పరిధిలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని, నేడు సుమారు రూ.644.64 లక్షల వ్యయంతో శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద రిటర్నింగ్ వాల్ నిర్మాణంకు శంకుస్థాపన, జన చైతన్య లేఔట్ వద్ద తారు, సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, దొగ్గవానిపాలెం ఓల్డ్ విలేజిలో సిసి రోడ్డు, కాలువలు ప్రారంభోత్సవం , పెందుర్తి బ్రిడ్జి నుండి గొర్లి వారి కల్లాల వరకు తారు రోడ్డు ప్రారంభోత్సవం, దొగ్గవానిపాలెం కాలనీలో సిసి రోడ్లు, కాలువలు ప్రారంభోత్సవాలు, ప్రసాద్ నగర్‌లో పార్క్ నిర్మాణం, దొగ్గవానిపాలెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన, గొర్లివారి కాలనీ ప్రాంతాలలో పైప్ లైన్ పనులు, హారిజాంటల్ డైరెక్షనల్ డ్రిల్లింగ్ పద్ధతిలో ప్రతిపాదిత 450 వీవీ వ్యాసం గల మీా కేసింగ్ పైపు, 250 వీవీ వ్యాసం గల క్యారియర్ పైపు ఏర్పాటు, పెందుర్తి జంక్షన్ నుండి రైల్వే గేట్ ప్రాంతం వరకు 250 వీవీ వ్యాసం గల హెచ్‌డిపిఇ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయుట, గోర్లివాని కాలనీలోని జనచైతన్య లేఅవుట్ నుండి ఏకలవ్య కాలనీ వరకు పైప్‌లైన్లను ప్రారంభోత్సవం పెందుర్తి శాసనసభ్యులతో కలిసి చేసామన్నారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, పెందుర్తి నియోజకవర్గంలోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి పరిధిలోని 96 వ వార్డులో సుమారు 6.45 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామని, శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావు, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, సంతోష్ కుమారి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వీరయ్య, కార్యనిర్వహక ఇంజనీరులు రాజశేఖర్, శివలతోపాటు వేగి దివాకర్, వేగి పరమేశ్వరరావు, పి.రాజేంద్రప్రసాద్, కిల్లి రమేష్, సేనాపతి శేఖర్, పీలా జితేంద్ర, ఆళ్ల రమేష్, నాయుడు, శరగడం బుజ్జి, జీవీఎంసీ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడ జోన్ ప్రణాళిక విభాగంలో కొనసాగుతున్న ఏసీబీ తనిఖీలు

**విశాఖ: మధురవాడ, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం నగరంలోని మధురవాడ జోన్ ప్రణాళిక విభాగంలో ఏసీబీ అధికా రులు చేపట్టిన తనిఖీలు కొనసాగుతున్నాయి. నిన్న నిర్వహించిన దాడుల్లో జప్తు చేసిన దస్త్రాల ఆధారంగా అధికారులు క్షేత్రస్థాయిలో కూడా పరిశీలనలు చేపడుతున్నారు. మధురవాడ ప్రాంతంలో ఉన్న అక్రమ నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించి, వివిధ ప్రదేశాల్లో ఆమోదించిన ప్లాన్లు, కార్యాలయ దస్త్రాలు మరియు క్షేత్రస్థాయిలో ఉన్న నిర్మాణాలను పరస్పరం సరిపోల్చి పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీలలో పలు నిర్మాణాలపై అనుమానాలు వ్యక్తమవడంతో అధికారులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి పూర్తి వివరాలను సేకరిస్తూ, నిబంధనల ఉల్లంఘనలపై తగిన చర్యలు తీసుకునే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ఇంకా కొన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# మాతృత్వం వెల కట్టలేనిది...!

**- "మన పెద్దాపురం టీమ్" కు అతిధుల అభినందనలు**



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** మాతృత్వానికి విలువ వెలకట్టలేమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. బుధవారం పెద్దాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో "మన పెద్దాపురం ఫేస్బుక్ టీం" వ్యవస్థాపక సభ్యుడు పేదిరెడ్డి నరేష్ అధ్యక్షతన నిర్వహించిన మాతృత్వం 100వ వారం కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాతృత్వం పేరిట ఏర్పాటు చేసిన పౌష్టికాహారం కార్యక్రమం 100 వారాలు పూర్తి అయిన సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గర్భిణీ స్త్రీలకు శీమంతాలు, పౌష్టికాహార కిట్టుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుమ్మల బాబు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి దవులూరి దొరబాబు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ప్రతి బుధవారం ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు మాతృత్వం పేరిట మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఆసుపత్రికి చికిత్సకు వచ్చిన ప్రతి గర్భిణీ వారి సమయాన్ని బట్టి ఎక్కువ సమయం వేచి ఉండాలంటే వారి ఆరోగ్యానికి ఇబ్బంది కలుగుతుందనే ఆలోచనతో మన పెద్దాపురం ఫేస్బుక్ టీం సరికొత్త ఆలోచనతో ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు ప్రతి ఒక్కరికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారి ఆకలి తీరుస్తున్నారని చెబుతూ వారి సేవలను అభినందించారు. మన పెద్దాపురం ఫేస్బుక్ టీం గత 14 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మద్దతు ప్రభుత్వం, రాజకీయ మద్దతుతో ప్రతి ఒక్కరు చేయూతగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, తద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చి ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి మన పెద్దాపురం పట్టణానికి పేరు తీసుకొస్తారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు, తెదేపా నాయకులు గుణం చంద్రమౌళిలు మాట్లాడారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శీమంతాలు నిర్వహించి వారికి పౌష్టిక ఆహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే శ్రీనివాసరావు, వెంకటేశ్వర రైస్ మిల్ డైరెక్టర్ వల్లూరు సత్య శ్రీరామ్, పెద్దాపురం పట్టణ జనసేన అధ్యక్షులు పోలమర శెట్టి సత్తిబాబు, కౌన్సిలర్ ఓబులశెట్టి గణేష్, ఆసుపత్రి డైరెక్టర్ వంగలపూడి సతీష్, మన పెద్దాపురం ఫేస్బుక్ సభ్యులు లక్ష్మణ్ దివాకర్, కోరుకొండ ప్రశాంత్, జయశ్రీ, మార్ని చిన్న, దేవత రాజేష్, తెదేపా నాయకులు నూనె రామారావు, కె ఎస్ ఆర్ కె చౌదరి, కాజా రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి శిబిరాలను విజయవంతం చేయాలి : జెడి డాక్టర్ శ్రీధర్ పిలుపు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ఈ నెల 16వ తేదీ నుంచి జరిగే పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.వడ్డి శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డిబిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పెద్దాపురం, కిర్లంపూడి మండలాల పరిధిలోని పశు వైద్యులకు, పారామెడికల్ సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అంబేద్కర్, సహాయ సంచాలకులు డాక్టర్ తుమ్మల రామస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలాల్లో రైతులకు అందుతున్న పశు వైద్య సేవలు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై సమీక్షించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పశువుల గాలికుంటు టీకాల శిబిరాల గోడ పత్రికలను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల పరిధిలోని పశు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

# సైన్స్ సెమినార్‌లో జ్ఞానీశ్వరికి ద్వితీయ స్థానం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో స్థానిక పిఎం శ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం విద్యార్థిని అక్కిన జ్ఞానీశ్వరి అత్యుత్తమ ప్రతిభ చూపి జిల్లా ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. బుధవారం జిల్లాస్థాయి సైన్స్ పోటీలు కాకినాడ ఏపీఎస్పీ పాఠశాలలో నిర్వహించారు. సైన్స్ సెమినార్‌లో చక్కటి ప్రతిభ చూపిన పాఠశాల ఏడవ తరగతి విద్యార్థిని ఏ జ్ఞానీశ్వరిను జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్, సైన్స్ అధికారి వినీల్ తదితరులు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ ఎన్ హరనాథ్, ఏ చక్రధర్, యాదిద్య తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీ విషయంలో షాక్ ఇచ్చిన నాగ్ అండ్ కో!



కింగ్ నాగార్జున 100వ చిత్రం తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్ర కావడంతో నాగార్జున ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సేఫ్ జోన్‌లోనే సినిమా చేస్తున్నట్లు అంతా భావిస్తున్నారు. ఇదొక క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని అంతా అనుకుంటున్నారు. కానీ రా కార్తిక్ ఇచ్చిన తాజా ట్విస్ట్‌తో మైండ్ బ్లాక్ అయింది. ఈషాక్‌తో ప్రేక్షకులే కాదు అక్కినేని అభిమానులు సైతం స్టన్ అవుతున్నారు. ఈ చిత్రం గురించి తొలుత బంగార్రాజు తరహాలో పల్లెటూరి నేపథ్యంలో సాగే కుటుంబ కథా చిత్రం అని ప్రచారం జరిగింది. నాగార్జున కూడా సాఫ్ట్ లుక్‌లో కనిపిస్తుండటంతో మరోసారి ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేశారని అంతా అనుకున్నారు. కానీ ఈ సినిమా గురించి కార్తీక్ తాజాగా ఏమన్నాడంటే? ఇందులో కుటుంబ విలువలు ఉన్న మాట వాస్తవమే .కానీ ఇది పక్కా హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ అని బాంబు పేల్చాడు. ఈ ట్విస్ట్‌తో ట్రేడ్ వర్గాలు కూడా విస్తుపోయాయి. సినిమాలో నాగార్జున పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోందిట. ఒక సాదాసీదా కుటుంబ వ్యక్తి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఏ స్థాయికి వెళ్ళాడు అనే పాయింట్‌తో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను ప్లాన్ చేశారట.

సినిమాలో స్టంట్స్, ఫైట్ మాస్టర్స్ పనితనం హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్టుగా ఉంటుందని, ముఖ్యంగా సెకండ్ హాఫ్‌లో వచ్చే యాక్షన్ బ్లాక్స్ నాగార్జున కెరీర్‌లోనే మునుపెన్నడూ చూడని విధంగా ఉంటాయని కార్తీక్ ధీమా వ్యక్తం చేశారు. ఈ యాక్షన్ ట్విస్ట్ వెనుక నాగార్జున ఆలోచన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వైల్డ్ డాగ్, ది ఘోస్ట్ వంటి చిత్రాలతో యాక్షన్ జోనర్‌లో ప్రయోగాలు చేసిన నాగ్ ఈసారి ఆ యాక్షన్‌కు బలమైన ఎమోషన్‌ను జోడించాలని కార్తీక్‌కు సూచించారట. కేవలం గన్‌లు, పేలుళ్ళు మాత్రమే కాకుండా కథలో అంతర్లీనంగా సాగే ఉత్కంఠ ప్రేక్షకులను సీట్ల అంచున కూర్చోబెడుతుందని చిత్ర యూనిట్ అంటోంది. అందుకే ఇదొక ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్నట్లు విషయం బయటకు వచ్చింది. నాగార్జున సరికొత్త మేకోవర్‌తో ఆకట్టుకుంటారని తెలుస్తోంది. వెండి తెరపై నాగ్ చూపించే యాక్షన్ విన్యాసాలు ఒక స్వీట్ సర్ ప్రైజ్ కానున్నాయంటున్నారు.

దర్శకుడు ఇచ్చిన చిన్న క్లూతో అక్కినేని ఫ్యాన్స్‌లో అంచనాలు రెట్టింపు అవుతున్నాయి. ఇప్పటి వరకూ ఫ్యామిలీ సినిమా అని డీలా పడిన అభిమాను లంతా నాగ్ సర్ యాక్షన్ సినిమా చేస్తున్నారు? అనే సరికి ఉత్సాహం నిండుకుంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ మైసూ ర్‌లో జరుగుతోన్న సంగతి తెలిసిందే. సినిమా స్టోరీ అక్కడ లోకేషన్లు డిమాండ్ చేయడంతో పాటు మైసూర్ నాగ్ సెంటిమెంట్ కావడంతో కీలక భాగమంతా మైసూర్‌లోనే షూట్ చేస్తున్నారు.

# అందుకే ఆయన డైరెక్టర్ వెర్షన్ ఆఫ్ పవన్ కళ్యాణ్!



డైరెక్టర్ హరీష్ శంకర్ పక్కా పవన్ కళ్యాణ్ ఫ్యాన్. అందులో ఎలాంటి సందేహం లేదు. తన అభిమాన హీరోను వెండి తెరపై ఎలా చూపించాలో? ఆయనకు తెలిసినంతగా మరెవరికీ తెలియదు. తొలి సినిమా గబ్బర్ సింగ్‌తోనే ప్రూవ్ చేసుకున్నాడు. ఆ తర్వాత హరీష్ శంకర్ ఫ్లాపుల్లో ఉన్నాపవన్ కళ్యాణ్ పిలిచి మరీఉస్తాద్ భగత్ సింగ్‌కి అవకాశం ఇచ్చారంటే హరీష్‌ని పవన్ ఎంతగా నమ్ముతారు అనడానికి ఇదొక మచ్చుతునక. త్వరలో రిలీజ్ అవుతోన్న ఈ సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. అయితే ప్రీ లుక్ పోస్టర్‌లో హీరో వెనుక నుంచి తీసిన ఫోటోలో ఉన్నది పవన్ కళ్యాణ్ కాదు. హరీష్ శంకర్ అనే ప్రచారం జరిగింది. దీంతో హరీష్ శంకర్ డూప్‌గా నటించారే వార్తలు నెట్టింట వైరల్ అయ్యాయి. అయితే ఈ పోలిక పై హరీష్ తాను ఇవ్వాల్సిన వివరణ ఇచ్చేసినా పవన్‌తో పోల్చడం పట్ల చాలా సంతోషాన్ని వ్యక్తం చేసారు. దీన్నో ప్రశంసగా, పురస్కారంగా తీసుకున్నట్లు హరీష్ మాటల్లో కనిపిస్తుంది. తనను ఆరాధ్య దైవం పవన్ కళ్యాణ్‌తో పోల్చడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒక అభిమానిగా తన హీరోని పోలి ఉన్నాననే వార్త వినడం కంటే పెద్ద సంతోషం మరొకటి ఉండదన్నారు. ఆయనతో పోల్చడం నిజంగా గర్వంగా, సంతోషంగా అనిపించిందన్నారు. వ్యక్తిగతంగానూ హరీష్‌లో పవన్ మ్యానరిజమ్ కనిపిస్తుంది. ఆయన నడిచే తీరు, డ్రెస్సింగ్ స్టైల్ వంటివి హరీష్ సినిమాల్లో ప్రతిబింబిస్తుంటాయి. అందుకే అభిమానులు కూడా హరీష్ శంకర్‌ను డైరెక్టర్ వెర్షన్ ఆఫ్ పవన్ కళ్యాణ్‌గా పిలుస్తుంటారు. పవన్ కళ్యాణ్ తో సినిమా అంటే చాలామంది దర్శకులు ఒత్తిడికి గురవుతుంటారు. ఆయనతో ఫ్రీగా పని చేయగలమా? లేదా? అన్న టెన్షన్ చాలా మందిలో కనిపిస్తుంది. కానీ హరీష్ శంకర్‌లో మాత్రం అలాంటి భావన ఎక్కడా కనిపించదు.

పవన్ కళ్యాణ్‌తో ఎంతో స్వేచ్ఛగా సినిమా చేయగలరు. పవన్‌ని తన దారిలోకి తెచ్చుకుని పని చేయిం చుకోవడంలో స్పెషలిస్ట్. ఈ విషయంలో త్రివిక్రమ్ కంటే హరీష్ శంకర్ మరింత మెరుగ్గా పనిచేస్తారని చెప్పొచ్చు. అలాగని పవన్ స్వేచ్ఛకు భంగం కలిగించరు. పవన్ రాజకీయ హోదాను దృష్టిలో పెట్టుకుని ఉస్తాద్ భగత్ సింగ్‌లో ఎలాంటి ఐటం పాట పెట్టలేదు. నిజానికి సినిమాలో ఐటం పాట అవసరమే. కానీ హీరో గౌరవానికి భంగం కలగకూడదనే ఉద్దేశంతో ఆ ఛాన్స్ తీసుకోలేదు.

# మోనాలిసా పెళ్లిపై డైరెక్టర్ సంచలన పోస్ట్.. కుట్రపూరితం అంటూ వీడియో రిలీజ్





ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో తన అమాయకపు చూపులతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 18 ఏళ్ల మోనాలిసా భోంస్లే వివాహం ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. తన ప్రియుడు ఫర్మాన్ ఖాన్‌ను పెళ్లాడిన మోనాలిసా, రక్షణ కోరుతూ పోలీసులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే, ఆమెను వెండితెరకు పరిచయం చేసిన దర్శకుడు సనోజ్ మిశ్రా తాజాగా స్పందిస్తూ.. ఇది కేవలం ప్రేమ వివాహం కాదని, దీని వెనుక పెద్ద కుట్ర ఉందని సంచలన వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇలా వున్నాయి..

**డైరెక్టర్ ఆవేదన - 10 కోట్ల లోన్ మరియు జైలు ప్రస్థానం:**

మోనాలిసా పెళ్లిపై దర్శకుడు సనోజ్ మిశ్రా ఒక వీడియోను విడుదల చేస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "నేను ఆ అమ్మాయిని గంగామాత అవతారంగా భావించాను. ఆమెను స్టార్‌ను చేసే క్రమంలో ఏకంగా రూ.10 కోట్లు అప్పు చేశాను, ఆ విషయంలో జైలుకు కూడా వెళ్లాను. కానీ ఇప్పుడు ఆమె ఒక వ్యక్తితో పారిపోయి అంతా నాశనం చేసింది" అని పేర్కొన్నారు. తన తండ్రి పోలీస్ స్టేషన్ బయట కన్నీరు మున్నీరుగా విలపించినా ఆమె పట్టించుకోలేదని, ఆమెను ఎవరో తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు.

**లవ్ జిహాద్ ఆరోపణలు - సౌత్ ఇండస్ట్రీ లింక్స్:**

ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, పక్కా పథకం ప్రకారం జరిగిన 'లవ్ జిహాద్' అని సనోజ్ మిశ్రా సంచలన ఆరోపణలు చేశారు. తన దగ్గర పని చేసిన ఒక వ్యక్తే ఆమెను ప్రలోభాలకు గురి చేసి, సౌత్ ఇండస్ట్రీలో అవకాశాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఇక మోనాలిసా తన కెరీర్‌ను, కుటుంబాన్ని వదిలేసి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కుంభమేళా సెన్సేషన్‌గా మారిన మోనాలిసా భవిష్యత్తు ఇప్పుడు అంధకారంలో పడిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**నెటిజన్ల చర్చ:**

మరోవైపు మోనాలిసా, ఫర్మాన్ ఖాన్‌ల పెళ్లి ఫోటోలు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కేరళలోని తిరువనంతపురంలో పోలీసుల సమక్షంలో వీరిద్దరూ వివాహం చేసుకున్నట్లు సమాచారం. ఈ వివాదంపై నెటిజన్లు రెండు వర్గాలుగా చీలిపోయారు. కొందరు ఆమె వ్యక్తిగత స్వేచ్ఛను సమర్థిస్తుంటే, మరికొందరు ఆమెను పరిచయం చేసిన దర్శకుడి ఆవేదనలో నిజం ఉందేమో అని చర్చిస్తున్నారు. ఒక సామాన్య అమ్మాయి ఇంటర్నెట్ సెలబ్రిటీగా మారి, ఇప్పుడు ఇలాంటి వివాదంలో చిక్కుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

# అమ్మ కలకు ప్రతిరూపంగా సాయిపల్లవి!



సాయిపల్లవి కేవలం నటి మాత్రమే కాదు. వెండితెరపై నాట్యం చేసే ఓ కావ్యం. ఆమె డాన్స్‌లో ఉండే గ్రేస్, వేగం, ఎమోషన్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తాయి. అయితే, సాయిపల్లవి ఇంత గొప్ప డాన్సర్ కావడానికి గల పునాది ఆమె ఇంట్లోనే పడింది. ఆమె తల్లి రాధామణి స్వయంగా గొప్ప నాట్య కళాకారిణి కావడమే సాయిపల్లవిలోని కళాకారిణి మేల్కొనడానికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. సాయిపల్లవి బాల్యం నుండే నాట్య వాతావరణంలో పెరిగారు. ఆమె తల్లికి నాట్యం పట్ల ఉన్న మక్కువ, సాధనను సాయిపల్లవి చిన్నప్పటి నుండి గమనిస్తూ వచ్చారు. తల్లి శిక్షణలో సాయిపల్లవి నాట్యంలోని మెళకువలను నేర్చుకోవడం వల్ల అమ్మడికి లయ, అభినయంపై చిన్న వయసులోనే పట్టు సంపాదించింది. ఒక రకంగా చెప్పాలంటే ఆమెకు నాట్యం అనేది వారసత్వంగా అందిన అపురూపమైన కానుక. చాలామంది డాన్సర్లు కేవలం స్టెప్పులను మాత్రమే అనుకరిస్తారు. కానీ సాయి పల్లవి ఆ స్టెప్పుల వెనుక ఉండే ఎమోషన్‌ను పండిస్తారు. దీనికి కారణం ఆమె తల్లి ఇచ్చిన సంస్కారవంతమైన శిక్షణే. శాస్త్రీయ నృత్యంలో ఉండే క్రమశిక్షణ, ముద్రలు కళ్ళతో పలికించే భావాలు ఆమె తల్లి ద్వారానే సాయిపల్లవికి అలవడ్డాయి. అందుకే సాయిపల్లవి వెస్ట్రన్ డాన్స్ చేసినా, ఫోక్ డాన్స్ చేసినా అందులో ఒక తెలియని క్లాసికల్ టచ్ కనిపిస్తుంది. సినిమాల్లో రాణించాలంటే కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అంతే కీలకం. ఆ విషయంలో సాయి పల్లవికి మామ్ నుంచి తొలి నుంచి దక్కుతుంది. సాయిపల్లవి డాక్టర్ చదివినప్పటికీ, ఆమెలోని డాన్సర్‌ను నిరంతరం ప్రోత్సహించింది తల్లే. ఢీవంటి డ్యాన్స్ షోలలో పాల్గొన్నప్పుడు కూడా ఆమె వెన్నంటి ఉండి ధైర్యాన్ని ఇచ్చారు. తల్లి అభిరుచుని గుర్తించిన కుమార్తె చిత్ర పరిశ్రమలో ఎదగడానికి ఎంతో శ్రమించారు. తల్లి సాధించలేనిది తాను సాధించి ఆ విజయాన్ని తల్లికి బహుమతిగా ఇవ్వాలనుకున్నారు. ఆ రకంగా తల్లి పేరును సాయి పల్లవి నిలబెట్టిందని చెప్పొచ్చు.

ప్రతి సినిమాలోనూ తన డ్యాన్స్‌తో ఒక మ్యాజిక్ క్రియేట్ చేయడం సాయి పల్లవి ప్రత్యేకత. సాయిపల్లవి గొప్ప డాన్సర్ కావడంలో ఆమె కృషి ఎంత ఉందో ఆ కృషికి మార్గం చూపిన ఆమె తల్లి రాధా మణి పాత్ర అంతకుమించే. డాన్సర్‌గా ఎంత గొప్ప స్థానంలో ఉందో నటిగానూ అంతే సక్సెస్ అయింది. ఇప్పటికే దక్షిణాదిన అన్ని భాషల్లోనూ సినిమాలు చేసింది. ప్రతిష్టాత్మక చిత్రం రామాయణంతో బాలీవుడ్‌లోనూ అడుగు పెడుగు పెడుతుంది. ఇందులో సీతమ్మ పాత్రలో యావత్ భారతాన్ని అలరించనున్నారు.

# విజ్ఞాన యాత్రలో పాల్గొన్న మరుపల్లి విద్యార్థులు

## - సందర్శనల ద్వారా విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన : ప్రధానోపాధ్యాయురాలు నాగమణి










**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం మండలంలోని మరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7, 8వ తరగతులు చదువుతున్న 30 మంది విద్యార్థులను వివిధ ప్రాంతాలకు విజ్ఞాన యాత్ర నిమిత్తం తీసుకువెళ్లినట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగమణి బుధవారం తెలిపారు. పీ.ఎం శ్రీ నిధులతో విద్యార్థిని, విద్యార్థులను జిల్లాలోని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రానికి, సెంచురియన్ యూనివర్సిటీకి తీసుకువెళ్లి యూనివర్సిటీ ప్రొఫెసర్లను కలిసి అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని నాగమణి విలేకరులకు తెలియజేశారు. ఉచిత ఒకేషనల్ సందర్శన కార్యక్రమంలో భాగంగా బొండపల్లి వనమిత్ర లోని గల నర్సరీని, గజపతినగరం ఏరియా ఆసుపత్రిని సందర్శించడం జరిగిందన్నారు. ఇటువంటి సందర్శనల ద్వారా విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన ఏర్పర్చడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు. విద్యార్థులకు తెలియని చాలా విషయాలను ఈ యాత్రల ద్వారా తెలుసుకోవడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ఆమె అన్నారు.


# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత : టీ టైప్స్ అధినేత యడారి శివరామకృష్ణ





**బూర్గంపాడు, (రాజధాని వార్తలు):** భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మసీదు రోడ్డు నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 67 మంది (తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం) విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నాడు పాఠశాలలో నిర్వహించే ఫేర్వెల్ డే సందర్భంగా బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, తెలంగాణ వాణి ప్రతినిధి, టీ టైప్స్ అధినేత యడారి శివరామకృష్ణ తన తండ్రి కీ'శే' యడారి సీతారాములు (సీతయ్య) జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చులతో సారపాక ప్రభుత్వ పాఠశాల నందు అదేవిధంగా సారపాక లోని కొందరు పేద విద్యార్థులకు కలిపి 40 కిట్ల పరీక్ష సామాగ్రిని (పరీక్ష పాడ్, రెండు పెన్నులు, స్కేలు, పెన్సిల్స్, ఎరేజర్, షార్ప్నర్) లను విద్యార్థిని విద్యార్థులకు, శివరామకృష్ణ మిత్రులైనటువంటి గార్లపాటి సుధాకర్, బనాత రాజా మిత్రులతో అందజేశారు. ఈ సందర్భంగా యడారి శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయుటకు సహకరించిన పాఠశాల హెడ్మిస్ట్రేస్ దూద, సహచర అధ్యాపకుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో శ్రద్ధతో, సమయానుకూలతతో, ఎటువంటి ఒత్తిళ్లు, ప్రేరణకు గురి కాకుండా పరీక్షల పై ప్రత్యేక దృష్టి సారించి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులతో విజయం సాధించాలని తల్లిదండ్రుల, చదువు నేర్పిన గురువుల ఆశలు ఆశయాలను తప్పకుండా నెరవేర్చాలని, అత్యధిక మార్కులతో విజయాలు సాధించి మీరు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సేవ కార్యక్రమానికి ఎల్లప్పుడు మా వెన్నుండి ముందుకు నడిపిస్తున్న మా మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సత్యనారాయణ ఇంచార్జ్ హెడమాస్టర్, కృష్ణవేణి, శ్రీదేవి, శైలజ, హేమ, నాగేశ్వరరావు, వ్యాస్, రమణ, ఉమామహేశ్వరావు, శ్రీనివాసు, గాంధీ, మల్లారావు, సత్య, శిలా, సీత, స్వరూప, బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ కేసు పాక రాజు, ఆర్ వెంకట్, ఎస్డి బాబాజీ, ముదిగొండ రాజేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సంక్షేమ హాస్టళ్లకు నిరంతరాయంగా ఎల్‌పిజి సిలిండర్ల సరఫరా జరగాలి : జె.సి. సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, నివాస పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్.పి.జి సిలిండర్ల సరఫరాలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో జిల్లా సరఫరా అధికారి, బి.సి., ఎస్.సి., ఎస్.టి. సంక్షేమ శాఖల ఉప సంచాలకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించడంలో గ్యాస్ కొరత రాకూడదని, క్షేత్రస్థాయిలో సరఫరా స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, సంక్షేమ సంస్థలు మరియు హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్లను నిర్ణీత సమయంలో సరఫరా చేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు అవసరమ య్యే సిలిండర్ల సంఖ్య మరియు ప్రస్తుత సరఫరా స్థితిగతుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం ఏరోజు కారోజు కార్యాలయానికి నివేదించాలని అన్నారు. గ్యాస్ సరఫరాను పర్యవేక్షించడానికి మరియు ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించడానికి సివిల్ సప్లైస్ శాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని వివరించారు. సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు మరియు విద్యా సంస్థల నిర్వాహకులు ఎప్పటికప్పుడు నోడల్ అధికారితో సమన్వయం చేసుకొని, గ్యాస్ లోటు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సరఫరా అధికారి, వివిధ శాఖల ఉప సంచాలకులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేసవి వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా అధికారులకు జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం






**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** రానున్న వేసవి కాలంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా అధికారులు ముందస్తు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వడగాల్పుల నివారణ కార్యాచరణ ప్రణాళిక – 2026' అమలుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వాటికి అనుగుణంగా ప్రతి అధికారి నిర్లక్ష్యం వహించకుండా పటిష్ట చర్యలు చేపట్టి, ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని హితవు పలికారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వడగాల్పుల నివారణ ముందస్తు చర్యలపై జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వడగాల్పుల నివారణ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలను గుర్తు చేస్తూ, వాటిని తూ.చ పాటించాలని ఆదేశించారు. జిల్లాలో వడదెబ్బ వలన ఒక్క ప్రాణ నష్టం జరగరాదని, అందుకు తగిన విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల మజ్జిగ పంపిణీ కూడా చేసేలా ఆలోచనలు చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని, వడదెబ్బకు గురైన వారికి తక్షణమే అందించాల్సిన ప్రథమ చికిత్సపై గ్రామ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. ప్రయాణాల్లో ఉన్న వారికి సైతం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వడగాల్పులు మరియు పిడుగుల బారి నుండి రక్షణ పొందేలా కరపత్రాలు, ఐ.ఇ.సి మెటీరియల్ ద్వారా ప్రజలను చైతన్య పరచాలని, మండలాల వారీగా ఉష్ణోగ్రతల సమాచారాన్ని ఎప్పటికప్పుడు వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు చేరవేయాలని అన్నారు.

**అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు**

మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని, తగినంత నీరు మరియు ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్యం మరియు పశుగ్రాసం విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ చేసిన ఇజ్జురోతు రామునాయుడు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని జిన్నాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 103 మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు, ఆపస్ రాష్ట్ర కార్యదర్శి ఇజ్జురోతు రామునాయుడు అతని తల్లి చిన్నమ్మలు జ్ఞాపకార్థం అట్టలు, పెన్నులు పెన్సిల్స్, ఎరేజర్స్, స్కేల్స్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రామనాయుడు మాట్లాడుతూ, విద్యార్థులందరూ చక్కగా 10వ తరగతి పరీక్షలు రాసి, ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మంచి మార్కులు తెచ్చుకోవడం ద్వారా స్కూలుకి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంచాడ సన్యాసినాయుడు, రిటైర్డ్ ఎంఈఓ ఇజ్జిరోతు రామునాయుడు, కొత్త శ్రీరంగరాజపురం సర్పంచ్ పైడపు నాయుడు, గ్రామ పెద్దలు అప్పలనాయుడు, సూరినాయుడు, సత్యారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేములవాడ గ్రామదేవత ముసాలమ్మకు వార్షికోత్సవ పూజలు

## - భక్తి శ్రద్ధలతో ముసాలమ్మ తల్లికి కుంకుమ పూజలు





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలం వేములవాడ గ్రామదేవత ముసాలమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 100 మంది ముత్తైదువులు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు. గ్రామదేవత పుట్టింటివారైన పుణ్యమంతుల అప్పారావు, సూర్యావతి దంపతులు, అత్తింటివారైన పాట్నీడి వంశీకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. వేములవాడ పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు చండీహోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కరప డీసీసీ చైర్మన్ పుణ్యమంతుల సత్యనారాయణ (పీజీ), ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు.

# కాజులూరు విద్యార్థుల ప్రతిభ అమోఘం




**కాజులూరు, (రాజధాని వార్తలు):** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి విజ్ఞాన వారోత్సవాలలో భాగంగా కాకినాడ ఏ.పి.ఎస్.పీ. క్వార్టర్స్‌లో నిర్వహించిన పోటీలలో పి.ఎం.శ్రీ జిల్లా ఉన్నత పాఠశాల, కాజులూరుకు చెందిన విద్యార్థులు ప్రతిభ అమోఘంగా ప్రదర్శించారు. సైంటిస్ట్ మోనో యాక్షన్ విభాగంలో బేబీ శ్రీ జాహ్నవి ప్రథమ స్థానాన్ని, పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగంలో జెస్సీ ప్రథమ స్థానాన్ని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుని, శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను ముందుకు నడిపిన గైడ్ టీచర్ చింతా నారాయణ మూర్తిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, కమిటీ సభ్యులు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్‌లు, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీరామచంద్రమూర్తి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ హరినాథ్, సైన్స్ ఉపాధ్యాయులు సత్యప్రసాద్, సుజాత, రాజ రాజేశ్వరి, గీత, కృష్ణవేణి, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీకామేశ్వరి, శ్రీనివాసరావు, బాషా తదితరులు అభినందనలు తెలియజేశారు.

# గరుడ వారధిపై వాహనాల నిషేధం సరైంది కాదు


## - ప్రజాభిప్రాయం లేకుండా తీసుకున్న ఏకపక్ష నిర్ణయంపై సిపిఎం అభ్యంతరం



**తిరుపతి, (రాజధాని వార్తలు):** నగరంలో నిర్మించిన గరుడ వారధిపై ప్రమాదాలు జరుగుతున్నాయనే కారణంతో ద్విచక్ర వాహ నాలు సహా వాహనాల రాకపోకలను నిలిపివేయడం సరైన నిర్ణయం కాదని సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్ పేర్కొన్నారు. ప్రజలతో ప్రజా ప్రతినిధులతో సంప్రదించకుండా అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం తగదని ఆయన విమర్శించారు. తిరుపతి నగరం తిరుమల యాత్రకు ప్రధాన కేంద్రంగా ఉండటంతో ప్రతిరోజు లక్షలాది మంది భక్తులు నగరానికి చేరుకుంటున్నారని, అలాగే ప్రముఖ విద్యా కేంద్రంగా ఉండటంతో వాహనాల రద్దీ కూడా రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో నగర ట్రాఫిక్ సమస్యలను తగ్గించాలనే ఉద్దేశంతోనే స్మార్ట్ సిటీ పథకం కింద గరుడ వారధిని నిర్మించారని తెలిపారు. వారధి ప్రారంభమైన తర్వాత నగరంలో ట్రాఫిక్ సమస్య కొంత వరకు తగ్గిన విషయం తెలిసిందే అని చెప్పారు. తిరుచానూరు, తనపల్లి ఆ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు గరుడ వారధి ద్వారా నేరుగా తిరుమలకు వెళ్లే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సౌకర్యం కలుగుతుందని అన్నారు. అలాగే తిరుమల నుంచి నగరానికి వచ్చే భక్తులు, అలిపిరి, లీలామహల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కలెక్టర్ కార్యాలయం వంటి ప్రాంతాలకు ట్రాఫిక్ రద్దీ లేకుండా సులభంగా చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. కొంతమంది డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నప్పటికీ, దాన్ని కారణంగా చూపించి హెవీ లోడ్ కలిగిన వాహనాలను ముఖ్యంగా ద్విచక్ర వాహనాలను నిలిపి వేయడం సరైన విధానం కాదన్నారు. ప్రమాదాలు గరుడ వారధిపైనే కాకుండా నగరంలోని ఇతర రోడ్ల పైన జరుగుతుంటాయని, వాటి నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. స్పీడ్ లిమిట్ అమలు చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ పోలీసులను నియమించడం వంటి చర్యల ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని సూచించారు. అవసరమైతే భారీ వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ద్విచక్ర వాహనాలకు అనుమతి ఇవ్వాలని అన్నారు. ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు నిర్మించిన గరుడ వారధిని ప్రజలకు దూరం చేయడం సరైన విధానం కాదని, ఈ నిర్ణయాన్ని అధికారులు వెంటనే పునః సమీక్షించి ద్విచక్ర వాహనాలకు అనుమతి కల్పించాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు వేణుగోపాల్ తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్







**గూడూరు, (రాజధాని వార్తలు):** చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరుగుతోంది. రెండవ రోజైన బుధ వారం జాతరకు భక్తులు పోటెత్తారు. ముత్యాలమ్మ అమ్మవారు వెండి చీరలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముత్యాలమ్మ, పోలేరమ్మ ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాం క్షించారు. అదేవిధంగా అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ గుండాల లీలావతి, గుండాల శ్రీదేవి, మట్టం శ్రావణి రెడ్డి, నాయకులు నల్లపురెడ్డి వినోద్ రెడ్డి ఇంకా పలువురు ప్రముఖులు వున్నారు. కంచి కామకోటి పీఠం టిటిడి విద్వాంసులచే నాదస్వర కచేరి ఏర్పాటు చేశారు. చిన్నారుల భరతనాట్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉత్సవ అమ్మవారిని సింహ వాహనంపై నిలిపి మంగళ వాయిద్యాలతో మాడవీధి ఉత్సవం నిర్వహించారు. పోలేరమ్మ అమ్మవారి నిలుపు, గురునాథ స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. జాతర సందర్భంగా తూర్పు కనుపూరు భక్తులతో కిటకిటలాడుతోంది. ఆలయ ఈవో కొమ్మల పూడి నవీన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుని పర్యవేక్షిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలో కీలకమైన మూడవ రోజున భారీ సంఖ్యలో లక్షలాది మంది భక్తులు తరలి వచ్చే అవకాశం వుంది. మూడవ రోజున జబర్దస్త్ నటులతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి.

# నిరాధారమైన వార్తలను నమ్మి తొందరపడి రొయ్యలను పట్టవద్దు

## - ఏపిఎస్ఎడిఎ-కో వైస్ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అమెరికా– ఇరాన్ యుద్ధం కారణంగా గల్ఫ్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో మీడియాలో వస్తున్న కథనాలను నమ్మి ఆక్వా రైతులు భయంతో తొందరపడి రొయ్యలను పట్టవద్దని ఏపీఎస్ఎడిఎ కో వైస్ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి సూచించారు. నెల్లూరు జిల్లా కేంద్రంలోని మత్స్యశాఖ జేడీ కార్యాలయంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై రైతులకు సూచనలు తెలిపారు. నిర్ధారణ కాని సమాచారంతో కొందరి ఆక్వా రైతుల్లో ఆందోళన ఏర్పడి సముద్ర ఆహార ఎగుమతులపై ప్రభావం ఉంటుందనే భయంతో ముందస్తు లేదా భయంతో రొయ్యలను పట్టే పరిస్థితి ఏర్పడుతుందని ఎగుమతిదార్లు తెలిపారని ఆయన వివరించారు. భారత్ నుండి మొత్తం సముద్ర ఆహార ఎగుమతుల్లో మధ్య ప్రాచ్య (గల్ఫ్) దేశాలకు వెళ్ళేది కేవలం 3 నుంచి 4% మాత్రమేనని తెలిపారు. అది కూడా ప్రధానంగా హోర్ముజ్ జలసంధి ద్వారా అన్నారు. ఇతర దేశాలైన ఈయూ, యూఎస్ఏ, జపాన్ చైనాలకు సముద్ర ఆహార కంటైనర్లు రెడ్ సి–సూయజ్ కాలువ, కేఫ్ ఆఫ్ గుడ్ హోప్, చైనా సముద్ర మార్గాల ద్వారా ఎటువంటి నిర్బంధంలో లేకుండా ఎగుమతులు కొనసాగుతున్నాయన్నారు. అందువల్ల ప్రస్తుత పరిస్థితులు భారతదేశ సముద్ర ఆహార ఎగుమతులపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశాలు లేవని తెలిపారు. ఎగుమతిదారులు చెప్పిన ప్రకారం అమెరికా మార్కెట్లో రొయ్యలకు డిమాండ్ ఈనెలాఖరు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. అమెరికా మార్కెట్లో సాధారణంగా 50 నుంచి 60 కౌంట్ రొయ్యలకు మంచి డిమాండ్ ఉంటుందని, వాటిని ఆంధ్రప్ర దేశ్ రైతులు సాధారణంగా ఉత్పత్తి చేస్తారని, ఆ కౌంట్ వచ్చేవరకు రొయ్యలను పట్టకూడదని సూచించారు. ప్రస్తుతం షిప్పింగ్ కంటైనర్ల కొరత ఉందని జరుగుతున్న ప్రచార వార్తల్లో నిజం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కంటైనర్లు ఇప్పటివరకు ఏవీ వెనక్కి రాలేదని వివరించారు. ఎగుమత్తులపై నిరంతరం పర్యవేక్షించేందుకు రైతులకు సమయానుకూలంగా సూచనలు చేసేందుకు ప్రతినెల చివరి వారంలో ఏపీఎస్ఎడిఎ డైరెక్టర్లు ఆక్వా కల్చర్ సలహా కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రైతులు ముందస్తుగా భయాందోళనతో రొయ్యలను పట్టడం వల్ల మార్కెట్లో ఒకేసారి అధిక సరఫరా జరిగి ధరలు పడిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. మత్స్యశాఖ అధికారులు, ఎగుమతి దారుల సలహాలతో రైతులు తమ ప్రణాళిక ప్రకారం సాగు పూర్తయ్యాక మాత్రమే రొయ్యల్ని పట్టుకోవాలని సూచించారు. సమావేశంలో మత్స్యశాఖ జేడీ, అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులందరికీ ఉచిత సహాయ పరికరాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయం



**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** సూళ్లూరు పేట పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ (ఏ.ఎల్.ఐ.ఎం.సి.ఓ) సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మరియు తిరుపతి జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో "దివ్యాంగులు మరియు వయోవృద్ధులకు సహాయక పరికరాల ఏ. డి.ఐ. పి & ఆర్.వి.వై మదింపు శిబిరం" నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులు అందరికీ నూరు శాతం (100% సాచురేషన్ పద్ధతిలో) అవసరమైన కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, ట్రైసైకిళ్లు, వాకింగ్ స్టిక్స్ తదితర సహాయక పరికరాలను ఉచితంగా అందించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ శిబిరం ద్వారా దివ్యాంగులు, వయోవృద్ధులకు అవసరమైన పరికరాలను వైద్యులు మరియు సాంకేతిక నిపు ణుల ద్వారా మదింపు చేసి, తదుపరి దశలో వారికి ఆ పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులు, వయోవృద్ధులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న అధికారులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, విద్యాశాఖ సిబ్బంది, మరియు దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆత్మీయ కలయిక





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయంలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా నియమితులైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్యకు బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు వైసీపీ నాయకులు నియోజకవర్గ వైసిపి అబ్జర్వర్ బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, సూళ్లూరుపేట ఎంపీపీ, సూళ్లూరుపేట మండల వై.యస్.ఆర్.సీ.పీ అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, నాయుడుపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, వైయస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, సూళ్లూరు పేట పట్టణ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, తడ మండల పార్టీ అధ్యక్షులు ఆర్ముగం, దొరవారి సత్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, వైయస్సార్సీపీ నాయుడుపేట మండల వైసీపీ సీనియర్ నాయకులు కట్టా భవాని శంకర్ రెడ్డి, కౌన్సిలర్లు దారా రవి, షేక్ షబ్బీర్, కావేరి పాకం అశోక్ కుమార్, రాయపు సరిత, వైయస్సార్సీపీ మహిళ విభాగం సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షురాలు ఈత రత్నశ్రీ, వైయస్ఆర్సీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, పేర్నాటి రాహుల్ మెస్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ క్యాన్సర్ నివారణ

## - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డి ఐ ఓ సత్యనారాయణ



**అమలాపురం, (రాజధాని వార్తలు):** స్త్రీలలో వచ్చే గర్భాశయ క్యాన్సర్ వంటి మహమ్మారి బారిన నేటి యువతరం బాలికలు పడకుండా హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్.పి.వి) వ్యాక్సినేషన్ కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బి.వి.వి.సత్యనారాయణ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా బండారులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఐఓ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం 14 ఏళ్ల వయసున్న బాలికలకు భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ సోకకుండా ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం (పి.హెచ్.సి) ప్రధాన వైద్యులు డాక్టర్ డాక్టర్ గౌతమి, డాక్టర్ అమృతలు ఆధ్వర్యంలో చేపట్టారన్నారు. హెచ్.పి.వి వ్యాక్సిన్ ఖర్చుతో కూడుకున్నప్ప టికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఉచితంగా అందిస్తున్నాయన్నారు. గర్భాశయ క్యాన్సర్ సోక కుండా హెచ్.పి.వి వ్యాక్సిన్‌ను ఏపీ వైద్య శాఖ ప్రారంభించినట్లు తెలిపారు. హెచ్.పి.వి వ్యాక్సినేషన్ చేయించుకోవడం ద్వారా హెచ్.పి.వి వైరస్ వ్యాప్తి చెందదని తెలిపారు. మూడు నెలల పాటు ఈ వాక్సినేషన్ కార్యక్రమం అందుబాటులో ఉంటుందన్నారు. బాలికల ఆరోగ్య రక్షణకు కీలక ముందడుగు అన్నారు. ఉచిత హెచ్ పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాలలోపు బాలికల ఆరోగ్య రక్షణకు కీలకమన్నారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నుండి బాలికలను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఉచిత హెచ్‌పివి వ్యాక్సి నేషన్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ఎంపీపీ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సినేషన్ ముఖ్య ఉద్దేశం బాలికల్లో భవిష్యత్తులో వచ్చే ప్రమాదకరమైన గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌ను ముందుగానే నివారించి, విముక్తి పొందేందుకు ఈ హ్యూమన్ పప్పిలోమా వైరస్ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోం దన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 14 సంవత్సరాలు పైబడి 15 సంవత్సరాలలోపు వయసు కలిగిన బాలికలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. డాక్టర్ గౌతమి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటి సర్వే నిర్వహించి వాక్సినేషన్ పొందే బాలికలను గుర్తించారన్నారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం వచ్చే మూడు నెలల పాటు కొనసాగుతుందని ఈ సమయంలో గుర్తించిన బాలికలందరికీ పూర్తిగా ఉచితంగా వ్యాక్సిన్ అందించబడుతుందని తెలిపారు. డాక్టర్ అమృత మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనేది మహిళల్లో ఎక్కువగా కనిపించే ఒక ప్రమాదకరమైన వ్యాధని తెలిపారు. అయితే ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధిని చాలా వరకు నివారించవచ్చని అన్నారు. ప్రత్యేకంగా చిన్న వయసులోనే హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకుంటే భవిష్యత్తులో ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జానకి లక్ష్మి, మాధవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఏ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ శారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ముందస్తు ఆరోగ్య రక్షణకు యోగా కీలకం



**(రాజధాని వార్తలు):** గత దశాబ్ద కాలంలో, యోగా కేవలం ఒక సాంప్రదాయ ఆరోగ్య పద్ధతిగా మాత్రమే కాక, శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆరోగ్య మార్గంగా గుర్తింపు పొందింది. శాస్త్రీయ పరిశోధనలు, డిజిటల్ ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం ద్వారా యోగాను కేవలం భారతీయ సాంస్కృతిక వారసత్వంగానే కాదు, ప్రజారోగ్యంలో ఒక శక్తివంతమైన సాధనంగా అర్థం చేసుకుంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సంప్రదాయ వైద్య (యోగా) సహకార కేంద్రంగా 2025-2029 కాలానికి మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా తిరిగి ఎంపికైంది. ఇది యోగా పరిశోధనలో భారత నాయకత్వాన్ని బలపరుస్తోంది. అంటువ్యాధులు కాని వ్యాధుల నివారణలో యోగా పాత్రను శాస్త్రీయంగా నిరూపించడంలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరిస్తోంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఎయిమ్స్ దిల్లీ వంటి ప్రముఖ సంస్థలతో కలిసి మధుమేహం, ఊబకాయం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలపై సాంకేతిక మార్గదర్శకాలను ఈ కేంద్రం రూపొందిస్తోంది. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా తన పరిశోధనా ల్యాబొరేటరీల ద్వారా యోగా వల్ల కలిగే శారీరక, రసాయన, మానసిక మార్పులను అధ్యయనం చేస్తోంది. వృద్ధాప్యంపై యోగా ప్రభావం, జీవనశైలి వ్యాధుల నియంత్రణపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఇది సాంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో అనుసంధానించే ప్రయత్నం. డిజిటల్ వేదికలు యోగాను సామాన్యులకు మరింత చేరువ చేశాయి. 'm-Yoga' మొబైల్ యాప్, 'Y-Break' ప్రోటోకాల్ వంటివి ఇందుకు ఉదాహరణలు. డబ్ల్యూహెచ్ఓ సహకారంతో రూపొందించిన m-Yoga యాప్‌ను ఇప్పటికే 1.1 లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. అలాగే, పనివేళల్లో 5-10 నిమిషాల పాటు చేసే 'Y-Break' (యోగా బ్రేక్) కార్యక్రమం ద్వారా 33 లక్షల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రయోజనం పొందారు. పరిశోధనల ప్రకారం, క్రమం తప్పకుండా 'Y-Break' ప్రాక్టీస్ చేయడం వల్ల కొన్ని వారాల్లోనే ఒత్తిడి 40 శాతం వరకు తగ్గుతున్నట్లు తేలింది. ఇది మానసిక చురుకుదనాన్ని, భావోద్వేగ స్థిరత్వాన్ని పెంచడమే కాకుండా, శరీరంలోని కార్టిసాల్ వంటి హార్మోన్ల స్థాయిల్లో సానుకూల మార్పులను తెస్తుంది. మెడ, భుజాలు, నడుము నొప్పి తగ్గడం, శ్వాస సామర్థ్యం పెరగడం వంటి శారీరక ప్రయోజనాలు కూడా కనిపిస్తున్నాయి. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, ప్రజారోగ్యం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కూడా ఒక మార్గంగా మారుతోంది. సంప్రదాయాన్ని సాంకేతికతతో జోడించడం ద్వారా 'గ్లోబల్ యోగా క్రాంతి'లో భారతదేశం ప్రపంచ నాయకుడిగా ఎదుగుతోంది. జూన్ 21న రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి మార్చి 13 నుంచి 100 రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుంది. ఈ వంద రోజులను మన దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడానికి ఒక ప్రేరణగా తీసుకుందాం. యోగాను జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా మనం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడమే కాకుండా, సామాజిక సామరస్యానికి, ప్రపంచ సంక్షేమానికి బాటలు వేయవచ్చు.

(రచయిత: ప్రతాపరావు జాదవ్; కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి).

# కావూరికి నివాళులు అర్పించిన సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు



**హైద్రాబాద్, (రాజధాని వార్తలు):** కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతి తీరని లోటని సిడబ్ల్యూసి సభ్యులు, ఏపిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. హైద్రాబాద్‌లో గురువారం నాడు కావూరి నివాసంలో ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కావూరి అంతిమ యాత్రలో పాల్గొని ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఏర్పాటుపై సీఎం అభినందనలు

**అమలాపురం, (రాజధాని వార్తలు):** అమరావతి రాజధాని వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం తొలి రోజు కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపన్యాసం అనంతరం తన వంతు సమయంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. 2024 ఆగస్టు నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు వెళ్లిన కోనసీమ వాసుల సమస్యలపై ఫిర్యాదులు రావడంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారించిందని హైదరాబాద్‌లోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ (పిఓ ఈ) కార్యాలయం సహకారంతో సేకరించిన డేటా ప్రకారం 2017-2024 మధ్య ప్రతి సంవత్సరం సుమారు 3,000-4,000 మంది కోనసీమ నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు ఉపాధి కోసం వలస వెళుతున్నారని వివరించారు. 2023-24లో ఈ సంఖ్య సుమారు 14,000కి పెరిగిందని వీరిలో ఎక్కువ మంది హౌస్‌కీపింగ్, కుకింగ్, సెక్యూరిటీ గార్డ్, డ్రైవర్, కార్పెంటర్, లేబర్ వంటి పనులు చేస్తున్నారని వివరించారు. ఏజెంట్లు మోసాలు, జీతాలు సక్రమంగా ఇవ్వని యజమానులు, భద్రత కరువు, సరైన ఆహారం పెట్టకపోవడం, వెట్టి చాకిరి, చిత్రహింసలు వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అక్కడ వలసదారుల సమస్యలను పరిష్కరించేందుకు 2025 మార్చిలో కలెక్టరేట్‌లో "కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్" సెంటర్ ఏర్పాటు చేసి ఐదుగురు సభ్యులతో హెల్ప్ డెస్క్ ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు 265 కేసులు నమోదయ్యాయని హెల్ప్‌లైన్ 1800-425-0488 ద్వారా ప్రతిరోజూ ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఆయా దేశాలలో వలసదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఇప్పటివరకు 87 మందిని విదేశాల నుంచి భారత్‌కు తిరిగి తీసుకు వచ్చామని అక్కడ పనిచేస్తూ పలు కారణాలతో మృతి చెందిన ఏడుగురి మృతదేహాలను భారత్‌కు తిరిగి తీసుకు వచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని ముఖ్యమంత్రికి కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారు. ఉద్యోగ మోసాలపై 41 విచారణలు నిర్వ హించామన్నారు. ఈ చర్యలను అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోనసీమలో ప్రారంభించిన ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచిస్తూ రాష్ట్ర స్థాయిలో మైగ్రేషన్ పోర్టల్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan